teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 311 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 26 మార్చి 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

**కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు అప్పగించిన నీరా కేఫ్**

**ఈ మేరకు ప్రభుత్వం జీవో జారీ**




తెలంగాణ బ్యూరో, మార్చి 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నది. ట్యాంక్‌బండ్ పీపుల్స్ ప్లాజాలో నెలకొల్పిన నీరా కేఫ్ ను కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు

మిగతా 2 లో




# రాజీవ్ యువ వికాసం పథకం మార్గదర్శకాలు

02

**మార్చి 17 నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు**

**రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మంది లబ్ధిపొందనున్న నిరుద్యోగులు**




ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువకులకు ఆర్థిక చేయూతను ఇవ్వడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ స్కీమ్‌లో భాగంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు రూ.4 లక్షల వరకు రుణాలు ఇవ్వబోతున్నారు. రూ.6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం కాగా మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ వాయిదా

**విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు**



హైదరాబాద్, మార్చి 25 (తీన్మార్ న్యూస్ ): తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు తగిన సమయం అని చెప్పలేదని అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం

మిగతా 2 లో

## రంజాన్ వేళ ముస్లిలకు పండుగ కిట్లు

**రంజాన్ పండుగ వేళ బీజేపీ మైనార్టీ మోర్చా కీలక నిర్ణయం**

**ప్రారంభంకానున్న సౌగాత్ ఈ మోడీ క్యాంపెయిన్**



హైదరాబాద్, మార్చి 25 (తీన్మార్ న్యూస్): రంజాన్ పండుగ సమీపిస్తోన్న వేళ బీజేపీ మైనార్టీ మోర్చా కీలక నిర్ణయం తీసుకున్నది. సౌగాత్ ఈ మోడీ క్యాంపెయిన్ ప్రారంభిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా రంజాన్ వేళ ముస్లిలకు పండుగ కిట్లను అందించబోతున్నారు. దేశ వ్యాప్తంగా 32 లక్షల మందికి ఈ కిట్లు అందించనున్నారు. ఈ నేపథ్యంలోనే 32 వేల మోర్చా కార్యకర్తలు, 32 వేల మసీదుల్లో ఈ కార్యక్రమానికి పూనుకున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా బుధవారం నాడు ఈ కిట్ల పంపిణీ

మిగతా 2 లో



02

## ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

**రుణమాఫీపై దేవుళ్లపై ఒట్టేసి మోసం చేశారని ఆరోపణలు**



## వర్షాకాల సమావేశాల్లో నూతన ఆదాయపు పన్ను బిల్లు

**కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్**

న్యూ ఢిల్లీ, మార్చి 25 (తీన్మార్ న్యూస్): పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో నూతన ఆదాయపు పన్ను బిల్లు చర్చకు తీసుకొస్తామని కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లుపై జరిగిన చర్చలకు సమాధానమిస్తూ ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని అన్నారు. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు,

మిగతా 2 లో

## రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు 480

**నీటి సమస్యలపై చర్యలు చేపట్టకుండా అందాల పోటీలా..?**

**మంత్రి జూపల్లిని ప్రశ్నించిన కేటీఆర్**



హైదరాబాద్, మార్చి 25 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో 480 మంది రైతులు అత్మహత్యలకు పాల్పడ్డారని, వేసవి సమయంలో నీటి ఎద్దడి నివారణపై చర్యలు చేపట్టకుండా అందాల పోటీలు నిర్వహిస్తారా.. అని మాజీ మంత్రి కేటీఆర్ ఎక్సయిజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లిని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కార్ రేస్ ద్వారా

మిగతా 2 లో



## సోమేష్ ఆత్మహత్యపై స్పందించిన ఆర్టీసీ ఎండీ

**సమస్య ఏదైనా సరే ఆత్మహత్య పరిష్కారం కాదు**

హైదరాబాద్, మార్చి 25 (తీన్మార్ న్యూస్): క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకుని అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్థాపానికి గురై గౌడవెల్లి గ్రామానికి చెందిన సోమేష్ ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా

మిగతా 2 లో



02

## బండి సంజయ్ పై అభ్యంతరకర పోస్టులపై ఫిర్యాదు

**బీఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్టులపై బీజేపీ సీరియస్**

## ఉగాది పండుగలోపు మంత్రివర్గ విస్తరణ

**ఏప్రిల్ లో కొత్త మంత్రుల చేత ప్రమాణ స్వీకారం**

**ఈ మేరకు కసరత్తు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం**



తెలంగాణ బ్యూరో, మార్చి 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఉగాది పండుగలోపు మంత్రివర్గ విస్తరణ చేసి ఏప్రిల్ మూడో తేదీన కొత్త మంత్రుల చేత ప్రమాణ స్వీకారం చేయించేలా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు

మిగతా 2 లో



## కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలి

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వ్యాఖ్యలు**

హైదరాబాద్, మార్చి 25 (తీన్మార్ న్యూస్): హరితహారంలో భాగంగా పెట్టిన కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

మిగతా 2 లో

## బెట్టింగ్ యాప్స్‌పై సుప్రీంకోర్టులో కేఏ పాల్ పిల్ దాఖలు

**ఈ మేరకు సంచలన ఆరోపణలు**



తెలంగాణ బ్యూరో, మార్చి 25 (తీన్మార్ న్యూస్): బెట్టింగ్ యాప్స్ పై యూట్యూబర్ అన్వేష్ స్టార్ట్ చేసిన పోరాటం జాతీయస్థాయిలో సంచలనం రేపుతోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో ఇప్పటికే పలువురు

మిగతా 2 లో

# రాజీవ్ యువ వికాసం పథకం మార్గదర్శకాలు విడుదల

తెలంగాణ బ్యూరో, మార్చి 25 (తీన్మార్ న్యూస్): ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువకులకు ఆర్థిక చేయూతను ఇవ్వడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ స్కీమ్‌లో భాగంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు రూ.4 లక్షల వరకు రుణాలు ఇవ్వబోతున్నారు. రూ.6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం కాగా మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారు. తాజాగా ఈ స్కీమ్‌కు సంబంధించిన గైడ్‌లైన్స్ ను ప్రభుత్వం విడుదల చేసింది.




రాజీవ్ యువ వికాసం మార్గదర్శకాలు విడుదల

- రూ.50 వేల లోపు రుణం తీసుకుంటే 100 శాతం సబ్సిడీ
- రూ.లక్ష లోపు రుణం తీసుకుంటే 10% మాఫీ
- రూ.2 లక్షల లోపు లోన్ తీసుకుంటే 20%) మాఫీ
- గ్రామీణ ప్రాంతాల వారి ఆదాయం రూ.1.50 లక్షలకు మించకూడదు
- అర్బన్ ఏరియాలో వారి ఆదాయం రూ.2 లక్షలు మించకూడదు
- నాన్ అగ్రికల్చర్ యూనిట్లకు 21-55 ఏండ్ల లోపు వారు అర్హులు
- అగ్రికల్చర్ దరఖాస్తుదారులకు 60 ఏండ్లు ఏజ్ లిమిట్
- ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం
- చిరు వ్యాపారాలు చేసుకునే వారికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.50 వేల రుణాన్ని అందిస్తుంది. వీరు ఒక్క రూపాయి కూడా తిరిగి కట్టాల్సిన పని లేదు. అలాంటి వ్యాపారులకు నూరుశాతం రాయితీతో రుణాలను మంజూరు చేయనుంది.

## ఎనిమిది రోజులపాటు జపాన్ పర్యటించనున్న సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, మార్చి 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు ఖరారు చేశారు. దాదాపు ఎనిమిది రోజులపాటు జపాన్ పర్యటనలో ఉంటారు సీఎం రేవంత్ రెడ్డి. జపాన్ లోని కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారితన అభివృద్ధితో పాటు తెలంగాణకు పెట్టుబడులను తీసుకొచ్చే లక్ష్యంతో ఆయన ఈ పర్యటనకు వెళ్తున్నారు. తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన సందర్భంగా జపాన్ సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతోపాటు స్కిల్ యూనివర్సిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిందిగా వారిని కోరే ఛాన్స్ ఉంది. ఒసాకాలో జరిగే ఇండస్ట్రియల్ ఎక్స్ పోలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారు. రాష్ట్రంలోని అనుకూల పరిస్థితులపై జపాన్ కంపెనీలకు వివరించి రాష్ట్రంలో పెట్టుబడులకు ఆహ్వానించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు కూడా జపాన్ వెళ్లనున్నారు. గతంలో ముఖ్యమంత్రి అమెరికా పర్యటన విజయవంతమైంది. తెలంగాణలో పెట్టుబడులకు వివిధ రంగాల్లో ప్రపంచంలో పేరొందిన భారీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈసారి పర్యటనలో జపాన్ సంస్థల పెట్టుబడులతో రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధి పెరగడంతోపాటు రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఏప్రిల్ 15 నుంచి 23 వరకు జపాన్‌లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. అయితే ఏప్రిల్ 15 లోపు డీ లిమిటేషన్‌పై హైదరాబాద్‌లో రెండో మీటింగ్ నిర్వహించే యోచనలో ఉన్నారు. ఈ సమావేశం ముగిసిన వెంటనే ఆయన ఢిల్లీ బయల్దేరి అక్కడి నుంచి జపాన్ పర్యటనకు వెళ్తారని అధికార వర్గాలు తెలిపారు.

## రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు 480



మొదటి పేజీ తరువాయి

రూ.700 కోట్లా ఆదాయం వచ్చిందని, రూ.46 కోట్ల ఖర్చు చేస్తే రాద్ధాంతం చేసి రేస్ నిర్వహణ జరగకుండా చేశారని, ఇప్పుడు రూ.54 కోట్లతో మిస్ వరల్డ్ పోటీలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీల ద్వారా ఆదాయం ఎలా వస్తుందో, కొలువులు ఎలా వస్తాయో పర్యాటక శాఖ మంత్రి వివరించాలని అన్నారు. మిస్ యూనివర్స్, మిస్ యూనివర్స్ అవుట్ డేటెడ్ అయ్యాయిని అన్నారు. ఇదే మంత్రి, బీఆర్ఎస్ హయంలో పర్యాటక మంత్రిగా ఉన్నారని అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి ఎప్రిల్ 14 నుంచి అయినా పర్యటకులు ఆహ్వానించాలని అన్నారు. అమరవీరుల జ్యోతిని పర్యాటక ప్రాంతంగా వినియోగించుకోవచ్చని అన్నారు. బీఆర్ఎస్ హయంలో రామప్పకు యూనిస్కో గుర్తింపు వచ్చిందని ఆ దిశగా కేంద్రానికి లేఖ రాసి గుర్తింపు తీసుకొచ్చామన్నారు. పర్యాటక అభివృద్ధి చేపడుతున్నామన్న రంగనాయక సాగర్, పోచంపాడు, మల్లన్న సాగర్ కాళేశ్వరంలో భాగంగా నిర్మించినవేనని గుర్తు చేశారు. మేము ఓఆర్ఆర్ టీవోటీ పద్ధతిలో 33 సంవత్సారా లీజ్ కు ఇస్తే ప్రశ్నించిన వారు, ఇప్పుడు పర్యాటక శాఖకు చెందిన భూములను 99 సంవత్సారాల లీజుకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ వాయిదా



మొదటి పేజీ తరువాయి

పిటిషనర్ల తరపు న్యాయవాదులను ప్రశ్నించింది.

పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరవున సీనియర్ న్యాయవాది అరియామా వాదనలు వినిపిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరపున లోకసభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీసు ఇచ్చారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మూడు వారాల్లో రిప్లై ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు వారాలు అయ్యిందని ఆ మూడు వారాలు, నోటీసులు ఎటువెళ్లాయో తెలీదని కౌశిక్ రెడ్డి న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి దాదాపు ఏడాది పూర్తి అయిందని ఇప్పటికీ స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా అని న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నవ్వుతూ చెప్పారు. స్పీకర్ క్వాషి జ్యూడిషియరీ అధికారాలతో ఉన్నారని రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలను కూడా పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై కూడా ఉందని న్యాయవాది సుందరం తెలిపారు. ఒకవేళ అది జరగడం లేదు అని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి కూడా రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. అలాంటి సందర్భంలో రాజ్యాంగ పరిరక్షకులుగా కోర్టులు జోక్యం చేసుకోవచ్చని చెప్పుకొచ్చారు. స్పీకర్ క్వాషీ జ్యూడిషియరీ అధికారాలతో ఒక ట్రిబ్యునల్‌గా స్పీకర్ వ్యవహరించాలన్నారు. స్పీకర్ అధికారాల్లోకి వెళ్లాలని, ఆయన విధుల్లో జోక్యం చేసుకోవాలని కోరడం లేదని కానీ, రాజ్యాంగ విధులు నిర్వర్తించాలని మాత్రమే తాము కోరుతున్నామన్న న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు కూడా స్పీకర్‌ను తగిన సమయం అని స్పష్టంగా చెప్పలేదన్నారు. అలాంటప్పుడు తాము వాటిని కాదని ఎలా ముందుకు వెళ్లగలమని ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి రాయలేం కదా అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం అభిప్రాయపడింది.

## రంజాన్ వేళ ముస్లిలకు పండుగ కిట్లు

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నారు. ఇవి పురుషులు, స్త్రీలకు అందించబోతున్నారు. ఈ కిట్లలో పలు రకాల డ్రై ఫ్రూట్స్ ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగల్లో రంజాన్ ఒకటి. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలను పాటించిన అనంతరం భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ. ఈ నెల 1వ తేదీన నెలవంక కనిపించడంతో ఈ పండగ సందడి ఆరంభమైంది. ఉపవాస దీక్షలు మొదలయ్యాయి. ముస్లింలు నెల రోజుల కాలాన్ని లెక్కించడానికి క్యాలెండర్‌కు బదులుగా చంద్రుడిని ఆధారంగా తీసుకుంటారు. నెలవంక దర్శనంతో ఆరంభం అయ్యే రంజాన్ ఉపవాస దీక్షలను మళ్లీ చంద్ర దర్శనం తరువాతే ముగిస్తారు. ఆ మరుసటి రోజే పండగను జరుపుకొంటారు.

## వర్షాకాల సమావేశాల్లో నూతన ఆదాయపు పన్ను బిల్లు

మొదటి పేజీ తరువాయి



సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాల హేతుబద్ధీకరణ అని వెల్లడించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు నాటికి సెలెక్ట్ కమిటీ తన నివేదికను సమర్పించనున్నట్లు తెలిపారు.

**కొత్త ఐటీ చట్టం**

ఇకపోతే, ఆదాయపు పన్ను చట్టం-1961 సవరించనున్నారు. అయితే, కొత్త బిల్లులో ఎలాంటి కొత్త పన్నులుప్రవేశపెట్టలేదని.. పన్ను చట్టాలను సరళీకృతం చేయడం అస్పష్టతలను తొలగించడం, పన్ను చెల్లింపుదారుల సమ్మతిని సులభతరం చేయడంపైనే దృష్టి సారిస్తుందని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న ఆదాయపు పన్ను చట్టం-1961లోని అంశాలనే స్పష్టంగా, సంక్షిప్తంగా, సరళమైన భాషలో, పునరావృతాలు లేకుండా రాయించారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా సరళీకరించిన ఈ అంశాలే నూతన ఆదాయపు పన్ను బిల్లులో ఉంటాయి. మరోవైపు, కొత్త బిల్లులోని పదాల సంఖ్య 2.6 లక్షలు కాగా ఇది పాత చట్టంలోని 5.12 లక్షల కంటే తక్కువ. ప్రస్తుత చట్టంలో 819 సెక్షన్లు ఉండగా కొత్త బిల్లులో 536 ఉన్నాయి. చాప్టర్స్ సంఖ్యను కూడా 47 నుంచి 23కి తగ్గించారు. కొత్త బిల్లులో 1200 నిబంధనలు, 900 వివరణలను తొలగించారు. ఇకపోతే, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూలైలో ప్రారంభమై ఆగస్టు వరకు జరుగుతాయి.

## ఉగాది పండుగలోపు మంత్రివర్గ విస్తరణ

మొదటి పేజీ తరువాయి



ప్రారంభించింది. కొత్తగా మంత్రివర్గం లోకి ఇద్దరు బీసీ, ఒక ఎస్సీ, ఒక రెడ్డికి అవకాశం లభించినట్లు తెలుస్తోంది. బీసీల్లో శ్రీహరి ముదిరాజ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎస్సీల్లో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఒకవేల మైనార్టీలకు అవకాశం ఇస్తే ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్, రెడ్డిల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం లభించినట్లు తెలుస్తున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు కొత్త ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అభిప్రాయాలు తీసుకొని వీరిని ఏఐసీసీ ఫైనల్ చేసినట్లు సమాచారం. మరోవైపు మంత్రివర్గ విస్తరణలో కచ్చితంగా తమకు పదవి దక్కుతుందన్న ఆశతో మరికొంతమంది ముఖ్య నేతలు ఇంకా పావులు కదుపుతున్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బలూ నాయక్ కూడా మంత్రి పదవి ఆశిస్తున్నారు.

## ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



హైదరాబాద్, మార్చి 25 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రుణమాఫీ పై దేవుళ్ల మీద ఒట్టేసి రేవంత్ మోసం చేశారని ఆరోపించారు. అసెంబ్లీ లో దానిపై ప్రశ్నిస్తే ప్రతిదాడులు, సస్పెన్షన్లు చేస్తున్నారని అన్నారు. బయట ప్రశ్నిస్తే పోలీస్ కేసులు పెడుతున్నారని తెలిపారు. రైతులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నేతలను నిలదీయాలని పిలుపునిచ్చారు. రైతుబంధు ఇచ్చేందుకు డబ్బులు లేవని పదే పదే చెబుతున్నారు. మరి %ఎవీణూ%లో రూ.20వేల కోట్లతో టెండర్లు ఎలాపిలుస్తున్నారని అడిగారు. రేవంత్ అత్తగారిల్లు, ఆయన భూములున్న ఆమనగల్‌కు రూ.5వేల కోట్లతో రోడ్డు ఎలా వేస్తున్నారని హరీష్ రావు ప్రశ్నించారు. వడగండ్ల వాన వల్ల రైతులందరూ నష్టపోయారని అగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. శాసనసభను వేదిక చేసుకుని రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని రైతుల ఆదుకునే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు.

## బండి సంజయ్ పై అభ్యంతరకర పోస్టులపై ఫిర్యాదు



తెలంగాణ బ్యూరో, మార్చి 25 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్టులపై తెలంగాణ బీజేపీ అధిష్టానం సీరియస్ అయింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులపై మంగళవారం సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తప్పుడు పోస్టులతో ప్రజలను బీఆర్ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్టులు తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడింది. సోషల్ మీడియా పోస్టులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో బీజేపీ పేర్కొన్నది. ఇదిలా ఉండగా కేసీఆర్ కు బీదర్‌లో దొంగ నోట్ల ప్రింటింగ్ ప్రెస్ ఉందని ఇటీవల బండి సంజయ్ ఆరోపించిన విషయం తెలిసిందే. కేసీఆర్ మనుషులు బీదర్‌లో దొంగనోట్లు ముద్రిస్తున్నారు. ఆ ప్రింటింగ్ ప్రెస్‌ను మూసివేసేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసులు సైతం ప్రయత్నించారు. ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో ఆగిపోయారు. ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ నేతలు ఆ దొంగ నోట్లే పంచారని బండి సంజయ్ ఆరోపించారు. బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా వేదికగా ట్రోల్ చేయడం మొదలెట్టారు. బండి సంజయ్ వ్యక్తిగత విషయాలను సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఎంపీ అవకముందు ఎంత ఆస్తి ఉండే ఎంపీ అయ్యాక ఎంత ఆస్తి పెరిగిందో చూడండి అంటూ విస్తృతంగా పోస్టులు పెట్టారు. దీంతో బండి సంజయ్‌ను పర్సనల్‌గా టార్గెట్ చేయడం పట్ల బీజేపీ అధిష్టానం సీరియస్ అయింది. ఈ నేపథ్యంలోనే సైబర్ క్రైమ్ పోలీసులకు కంప్లైంట్ చేసింది.

## సోమేష్ ఆత్మహత్యపై స్పందించిన ఆర్టీసీ ఎండీ



మొదటి పేజీ తరువాయి

వేదికగా స్పందించారు. సమస్య ఏదైనా సరే ఆత్మహత్య అనేది పరిష్కారం కాదు అని యువతకు సూచించారు. బెట్టింగ్ భూతాన్ని పూర్తిగా నిర్మూలించడానికి సజ్జనార్ అవిరామ కృషి చేస్తున్న విషయం తెలిసిందే. సజ్జనార్ తన ఎక్స్ ఖాతాలో ఈవిధంగా రాసుకొచ్చారు. ఆన్ లైన్ బెట్టింగ్ భూతానికి వ్యసనపరులై బలవన్మరణాలకు పాల్పడకండి. ఆలోచించండి మీరు క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వల్ల మీ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంతటి క్షోభను అనుభవిస్తారో ఆలోచించండి. సమస్య వచ్చినప్పుడు దాని నుంచి ఎలా బయటపడాలో అన్వేషించాలే తప్ప చనిపోవాలనే ఆలోచనే రాకూడదు. ఉన్నది ఒక్కటే జీవితం. ఏం సాధించిన అందులోనే. జీవన ప్రయాణంలో ఒక్కసారి కిందపడితే సర్వం కోల్పోయినట్లు కాదు కదా. అమూల్యమైన జీవితాన్ని అర్ధాంతరంగా కాలదన్నుకోవద్దు. చీకటి వెలుగులా నిత్యం కష్టసుఖాలు అందర్నీ వెంటాడుతూనే ఉంటాయి. కష్టకాలంలో బాధలను ఇతరులతో పంచుకోవాలి. పరిష్కార మార్గాలు వెతకాలి. ఎంత కష్టం వచ్చినా ఎల్లకాలం ఉంటుందా? చనిపోయినంత మాత్రాన సమస్యలు టక్కున మాయమవుతాయా!? బలవన్మరణం వద్దు బతికి సాధించడమే ముద్దు అని యువతకు సూచించారు.

## కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలి

మొదటి పేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ సమావేశాల్లో భాగంగా మంత్రులు ఆయా శాఖల పద్దలను ప్రవేశపెట్టారు. వీటిపై శాసనసభలో చర్చ జరుగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ హయాంలో 200 కోట్ల చెట్లను పెట్టామని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అటవీ ప్రాంతం ఏడు శాతం పెరిగిందని తెలిపారు. దీనిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పందిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో హరితహారంలో భాగంగా 200 కోట్ల మొక్కలు నాటామని చెబుతున్నారని, అందులో ఆక్సిజన్ పీల్చి కార్బన్ డై ఆక్సైడ్ వదిలే హానికరమైన కోనోకార్పస్ మొక్కలు కూడా ఉన్నాయని తెలిపారు. వాటి మీద కనీసం పిచ్చుకలు కూడా వాలడానికి ఇష్టపడవని చెప్పారు. దీనికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అవి కొన్ని మొక్కలు మాత్రమే కలిశాయని, పెరిగిన 7 శాతంలో అవి తక్కువేనని చెప్పారు. దీనిపై స్పీకర్ స్పందిస్తూ కొన్ని కాదు, పెద్ద మొత్తంలో అవే ఉన్నాయని, హైవే రోడ్ల వెంట, డివైడర్లపై కూడా అవే ఉన్నాయని చెప్పారు. అలాగే ప్రభుత్వం వాటిని వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని సభాపతి సూచించారు.

## తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

అప్పగించింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు సహకరించిన ఎమ్మెల్సీ, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు కల్లుగీత విభాగం అధ్యక్షులు నాగరాజు గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

ఇదిలా ఉండగా ప్రభుత్వం ఎక్సైజ్, పర్యాటకశాఖలతో సంప్రదింపులు జరిపిన తర్వాత నీరా కేఫ్‌ను పర్యాటకశాఖ నుంచి తెలంగాణ రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు బదిలీ చేసింది. ఆ భూమి టూరిజం శాఖది కావడంతో నీరాకేఫ్ నుంచి వచ్చే ఆదాయంలో 30శాతం టూరిజంశాఖకు చెల్లించాలని పేర్కొంది. బీసీ సంక్షేమశాఖ, పర్యాటకశాఖ, రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.




## బెట్టింగ్ యాప్స్ పై సుప్రీంకోర్టులో "కేఏ పాల్" పిల్ దాఖలు

మొదటి పేజీ తరువాయి



యూట్యూబర్లు, టాలీవుడ్ స్టార్లపై కేసు నమోదు చేశారు పోలీసులు. ఇదిలా ఉండగా ఇప్పుడు సీన్ లోకి ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఎంటరయ్యారు. బెట్టింగ్ యాప్స్ పై సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేశారు కేఏ పాల్. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు కేఏ పాల్. బెట్టింగ్ యాప్స్ డ్రగ్స్ కంటే ప్రమాదకరమైనవి అని ప్రతి ఇంట్లో అరచేతిలో ఉండే ఫోన్లోనే లభిస్తాయని అన్నారు. తెలంగాణలో యాప్స్ పై బ్యాన్ ఉన్నప్పటికీ 978 మంది చనిపోయినట్టు అధికారిక గణాంకాలు చెబుతున్నాయని అన్నారు కేఏ పాల్. క్రీడాకారులు, సినీ నటులను యువత రోల్ మోడల్ గా తీసుకుంటారని కానీ వారంతా సైతాన్లుగా మారారని అన్నారు. పరోక్షంగా ఇంత మంది చావులకు కారణమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు కేఏ పాల్. బెట్టింగ్ యాప్స్ ద్వారా రూ. 7 - 14వేల కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వాలు మిన్నకున్నాయని ఆరోపించారు కేఏ పాల్. అంతకంటే ఎక్కువ నిధులు నేను తెచ్చి పెడతానని అన్నారు. అన్ని మనీ గేమింగ్ యాప్స్‌ను తక్షణమే బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు కేఏ పాల్. 72 గంటల్లోగా సెలబ్రిటీలు ముందుకొచ్చి క్షమాపణ చెప్పాలని నష్టపోయినవారికి పరిహారం ఇప్పించాలని అన్నారు. సెలబ్రిటీలు ఎవరినీ వదిలిపెట్టనని ఇది బెదిరింపు కాదు, ఈడ్చుకెళ్తానంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు కేఏ పాల్.

# లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య



హనుమకొండ జిల్లా, మార్చి 25 (తీన్మార్ న్యూస్): లక్ష్య సాధనకు ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్ ను జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశమై స్టడీ సర్కిల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టడీ సర్కిల్ లోని విద్యార్థుల డార్మెట్రీ, లైబ్రరీ, డైనింగ్ హాల్, వంట గది కలెక్టర్ పరిశీలించారు. స్టడీ సర్కిల్ ఉద్యోగార్థులకు 75 రోజుల పాటు చేపట్టిన ఉచిత శిక్షణా తరగతులకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటి సారి పోటీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అనుసరించాల్సిన వ్యూహాన్ని గురించి కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్‌ను అనుసరించాలని కలెక్టర్ అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని, తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని ఆమె అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేసుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనుకావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వ ఉద్యోగాల సాధన 3, 6 నెలలలో పూర్తయ్యేవి కావని, నిరంతర ప్రక్రియగా సిద్ధమయి ఉండాలన్నారు. మొదటి సారి సాధించలేకపోయిన రెండవ, మూడవ సారి ప్రయత్నం చేస్తూనే ఉండాలని అన్నారు. 75 రోజుల పాటు శిక్షణ పూర్తయినప్పటికి స్టడీ సర్కిల్ శిక్షణ సిబ్బందితో ఎల్లప్పుడు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని, నోటిఫికేషన్‌లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. శిక్షణ కేంద్రం నుండి తమ తమ ఇండ్లకు వెళ్లినప్పటికి బ్యాచ్‌లో ఉన్న విద్యార్థులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి అప్‌డేట్ సమాచారం అందించడం జరుగుతుందన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. మానసికంగా దృడంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు. లక్ష్య సాధనకు వనరులు ఎప్పుడు అడ్డంకి కాదని ఆమె తెలిపారు. శిక్షణా కేంద్రంలో ఇంకా కావలసిన వసతులును సమకూర్చడం జరుగుతుందని, వనరులు సృష్టించుకోవాలని, అవకాశాలు విజయానికి మెట్టుగా మలచుకోవాలని కలెక్టర్ అన్నారు. ఉద్యోగార్థుల సందేహాలు, అనుసరించాల్సిన విధి విధానలపై విద్యార్థులకు కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట డిటిడిఓ ప్రేమకళా, ఏసీఎం సారయ్య దొర, ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్ ప్రిన్సిపల్ లింగాల శ్రీరాములు, తదితరులు ఉన్నారు.

## కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్



వరంగల్ జిల్లా, మార్చి 25 (తీన్మార్ న్యూస్): సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ నగరం లోని పాత ఆజంజాహి మిల్స్ గ్రౌండ్స్ లో 16.7 ఎకరాల విస్తీర్ణంలో 80 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జి ప్లస్ టు కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి స్థాయిలో పనుల పురోగతిని బ్లూ ప్రింట్ మాప్ ప్రకారం పరిశీలించారు. సంబంధిత కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకోగా, భవన స్ట్రక్చర్, బ్రిక్స్ వర్క్, సివిల్ వర్క్స్ ఫ్లోరింగ్ దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయని, ఫినిషింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. పురోగతిని రోజువారీగా అందించాలని సూచించారు. పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా చేపట్టి 2025 సెప్టెంబర్ చివరి నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా రోడ్ల భవనాల అధికారి రమేష్, డిఈ శ్రీధర్,కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విశ్వ ప్రసాద్, ఏఈ శ్రీకాంత్, తసిల్దార్ ఇక్బాల్, ఏజెన్సీ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత కార్యాలయాల భవన సముదాయం వద్ద చలివేంద్రం ప్రారంభం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





జనగామ జిల్లా, మార్చి 25 (తీన్మార్ న్యూస్): ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంగా ప్రజలు చలివేంద్రాలను వినియోగించుకొని దాహార్తిని తీర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం, జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయ మెయిన్ గేట్ వద్ద సెర్ప్ - గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్యచే చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రిబ్బన్ కత్తిరించి, ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం, అలాగే కలెక్టరేట్ కు వచ్చే అర్జీదారులు, సందర్శకులు వేసవి తాపం నుంచి సేద తీరేందుకు వీలుగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలంతా ఈ చలివేంద్రాన్ని వినియోగించుకొని తమ దప్పికను తీర్చుకోవాలని కోరారు. అనంతరం ప్రజలకు కలెక్టర్ మంచి నీటిని అందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ వసంత, ఎల్డీఎం శ్రీధర్, సమాఖ్య మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడవద్దు

### ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్



ఆత్మకూర్ మార్చ్ 25 తీన్మార్ న్యూస్: ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ చట్టరీత్య నేరమని వనపర్తి జిల్లా ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ అన్నారు. మంగళవారం రోజు ఆయన సీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల యువత క్రికెట్ మ్యాచ్ లపై బెట్టింగులు పెట్టుకొని డబ్బులు పోగొట్టుకొని ఇలాంటివారిని ఇబ్బంది పెట్టడం తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకోవడం లాంటివి అక్కడక్కడ జరుగుతున్నాయన్నారు. కావున యువత బెట్టింగ్లకు పాల్పడకుండా, బెట్టింగ్ జోలికి వెళ్లకుండా బెట్టింగ్లు నిర్వహించడం చట్టరీత్య నేరమని అన్నారు.కావున యువత అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని యువతకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఈ సందర్భంగా వారు అన్నారు.

## ఉన్నత విద్యా మండలి చైర్మన్ని కలిసిన పార్ట్ టైం అధ్యాపకులు

### సమస్యలనుపరిష్కరించాలని విజ్ఞప్తి



హైదరాబాద్, మార్చి 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్, ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డిని, పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను వివరించిన అసోసియేషన్ ప్రతినిధులు తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు స్వయం ప్రతిపత్తి సంస్థల విషయాన్ని మరిచిపోయాయని, దయచేసి పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆరుట్ల జానకి రెడ్డి,కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ జూలు నాగేశ్వర్, డాక్టర్ బానోతు శంకర్,ఉపాధ్యక్షులు డాక్టర్ యుగేందర్ నాతి,డాక్టర్ విష్ణు భూపతి,డాక్టర్ సుందర్,కార్యదర్శి డాక్టర్ జీవన్ ,డాక్టర్ ప్రకాష్,డాక్టర్ చీకట్ల శ్రీనివాస్,డాక్టర్ బోనాల మురళి డాక్టర్ వినయ్,డాక్టర్ ఆదినారాయణ డాక్టర్ కట్టా శేఖర్,డాక్టర్ శివ ,డాక్టర్ రాహుల్, డాక్టర్ ప్రశాంత్, పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ పర్యవేక్షణ



### 25 శాతం రాయితీని సద్వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా, మార్చి 25 (తీన్మార్ న్యూస్): మంగళవారం, జనగామ పురపాలిక పరిధిలో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ఆన్లైన్ విధానాన్ని నిశితంగా పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకొని, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎల్ఆర్ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు పూర్తిస్థాయి రుసుమును చెల్లించి ప్లాట్ ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు.

అలాగే స్థానిక మూడో వార్డులో ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కింద ప్లాట్ రుసుము చెల్లించిన ఓ దరఖాస్తుదారుడి ప్లాట్ ను సందర్శించి, పర్యవేక్షించి, అతనికి ఈ రాయితీని మినహాయిస్తూ, భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

### పన్నువసూలు వేగవంతం చేయండి

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఆత్మకూర్ మార్చ్25 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా అమరచింత, ఆత్మకూరు మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి, నల్ల పన్నుల వసూళ్ల సహా ఎల్ఆర్ఎస్ పేమెంట్ లపై దృష్టి సారించాలని, అదేవిధంగా లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం అమరచింత మున్సిపాలిటీ కార్యాలయంలో ఆత్మకూరు, అమరచింత మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో ప్రాపర్టీ, నల్లా పన్నుల వసూళ్ల వేగం పెంచాలని, ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించడానికి వీల్లేదని సూచించారు. బిల్ కలెక్టర్ ల తో పాటు మున్సిపాలిటీలో సిబ్బందిని అందరినీ పన్ను వసుల కోసం కేటాయించి వేగంగా వసూళ్ల చేయాలన్నారు.నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పన్నుల వసూళ్లపై పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్ల కోసం వెళ్లే సిబ్బంది వద్ద తప్పనిసరిగా అత్యధిక బకాయిలు ఉన్న వారి జాబితా ఉండాలని సూచించారు.

బకాయిలు ఉన్నవారికి నోటీసులు పంపించాలని పోస్ట్ ద్వారా, మరియు డోర్ టు డోర్ వెళ్లినప్పుడు కూడా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా, రెండు మున్సిపాలిటీల యొక్క ఆదాయము, ఖర్చులపై కలెక్టర్ సమీక్షించారు.

**ఎల్ఆర్ఎస్ పేమెంట్లపై దృష్టి సారించాలి**

ఎల్ఆర్ఎస్ పేమెంట్లపై మున్సిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇదివరకే రూ.1000 కట్టి దరఖాస్తు చేసుకున్న వారు ఎల్ఆర్ఎస్ ఫీజు పేమెంట్ చేసి రెగ్యులరైజ్ చేసుకునే విధంగా వారికి తెలియజేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్లను క్రమబద్ధీకరించుకోకపోతే అనధికారిక లేఔట్ లపై చర్యలు తప్పవని యజమానులకు తెలియజేయాలన్నారు. ఈ సమావేశ కార్యక్రమంలో అమరచింత మున్సిపల్ కమిషనర్ రవిబాబు, ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ ఉన్నారు.



## పార్లమెంట్ ముట్టడి చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూర్ మార్చ్ 25 తీన్మార్ న్యూస్: దేశవ్యాప్తంగా ఉన్నటువంటి నిరుద్యోగుల సమస్యలపై వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్ లు విడుదల చేయాలని నిరుద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని యూత్ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో పార్లమెంటు ముట్టడి చేశారు. వెంటనే ఉద్యోగుల నోటిఫికేషన్ విడుదల చేసి ఖాళీలను భర్తీ చేయాలని నిరుద్యోగుల సమస్యల పరిష్కరించాలని మక్తల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు తులసిరాజ్ యాదవ్ డిమాండ్ చేశారు.



## కూలీలతో కలిసి ఉపాధి హామీ పనులలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 25 (తీన్మార్ న్యూస్): టేకులపల్లి మండలం లో జరుగుతున్న పలు ఉపాధి హామీ కూలి పనులను స్వయంగా వెళ్ళి పరిశీలించిన కలెక్టర్ కూలీలతో కలిసి పలుగు పార పట్టి కాసేపు మట్టి తవ్వి పోశారు.మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ టేకులపల్లి మండలం బోడు గ్రామపంచాయతీ నందు జరుగుచున్న రైతు సమ్మయ్య ఫారం పాండు పనిని పరిశీలించి కూలీలతో పాటు సరదాగా సుమారు 45 నిమిషాలు పనిచేసినారు. మరియు పక్కనే జరుగుతున్న రహదారి నిర్మాణం పనిని పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు మరియు ప్రతి కుటుంబం 100 రోజులు పూర్తి చేసుకోవాలని, ప్రతిరోజు ప్రతి కూలి 300 రూపాయలు కొలతల ప్రకారం పని చేసుకోవాలని ఎక్కువ గంటలు పని చేయాలని, మరియు ఎండాకాలం దృష్ట్యా ఉదయాన్నే ఉపాధి పనులకు హాజరయ్యి పని చేసుకోవాలని కూలీలకు తెలియజేశారు. రైతులు రాబోయే రోజులలో నీటి ఎద్దడి దృష్ట్యా అందరూ ఫారం పా%శీ%డు నిర్మాణాలను పెద్ద ఎత్తున నిర్మించుకోవాలని, మరియు ఎక్కువ ఆదాయం వచ్చే మునగ పంటల సాగును చేపట్టాలని రైతులకు తెలియజేశారు. మరియు ముగ్గురు రైతులు యాదగిరి, రవి మరియు శ్రీను లు సాగు చేస్తున్న 6 ఎకరాల మునగ తోట సాగును పరిశీలించి రైతులతో మాట్లాడినారు. మరియు సంతృప్తి వ్యక్తం చేసినారు. అనంతరం ఎర్రాయి గూడెం గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీ పథకంలో నూతనంగా నిర్మించిన రెండు పశువుల షెడ్లను గూగులత్ శాంతి మరియు బీమ్లి షెడ్ లను పరిశీలించి వీటిని పశువుల కొరకు సద్వినియోగం చేసుకోవాలని రైతులను ఆదేశించినారు.రైతులకు, అధికారులకు పలు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన , ఎంపీడీవో జి. రవీందర్, ఎంపీఓ గాంధీ మరియు ఏవో అన్నపూర్ణ, ఏపీవో శ్రీనివాస్ ఈసీ తిరుపతయ్య టిఏ ఈశ్వరి ఎఫ్ఏ లు కార్యదర్శిలు మరియు ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ గేమ్స్ మరియు ఐపీఎల్ బెట్టింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు

### యువత బెట్టింగ్ కు దూరంగా ఉండాలి

### ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్



ఆత్మకూర్ మార్చి 25 తీన్మార్ న్యూస్: ఆన్లైన్ లో గేమ్స్ ఆడడం మరియు ఐపీఎల్ బెట్టింగ్ అనేది చట్ట విరుద్ధం అని ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ అన్నారు. మంగళవారం రోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ బెట్టింగ్ అనేది ఇది ఆర్థికంగా. సామాజికంగా కుటుంబ జీవితాలను నాశనం చేస్తుంది. ఇక %×ూా% మ్యాచ్ లు ప్రారంభమైనవి. వీటిని అదునుగా చూసుకొని కొందరు స్వార్థపరులు చెడు నడత గల వ్యక్తులు క్రికెట్ బెట్టింగ్ లకు తెర లేపే అవకాశం ఉంది. బెట్టింగ్ లకు బలి అవుతున్న వారిలో ఎక్కువ శాతం యువతే వుంటున్నారని వారు అన్నారు. ఈ బెట్టింగ్ సమయంలో సులభంగా అధిక నగదును అర్జించ వచ్చునని యువత ఆశ చూపుతూ బెట్టింగ్ ఊబి లో దించుతారన్నారు. ఒక్క సారి బెట్టింగ్ కి బానిస అయితే వాటి నుంచి బైటకు రావటం కష్టతరం అవుతుందన్నారు. బెట్టింగ్ లో ఒక్కసారి ఆదాయం వచ్చిన పలు మార్లు నష్టపోవడం జరుగుతుంద న్నారు. ఆ నష్టాలను భర్తీ చేసుకోవడం కోసం, చేసిన అప్పు కట్టడానికి యువత దారి తప్పుతూ దొంగతనాలు, ఇతర మోసాలకు పాల్పడటం ప్రారంభిస్తారు. ఇతర నేరాలకు పాల్పడుతూ వారి బంగారు భవిష్యత్ అంధకారంలోకి నెట్టి ఏం చేయాలో తేలియని అగమ్య గోచరంగా వారి జీవితాలు తయారవుతాయి. కాబట్టి బెట్టింగ్ అనేది ఒక పెనుభూతం లాంటిది. ఆశ చూపి అంధ పాతాళంలోకి నెట్టేస్తుంది. యువత బెట్టింగ్ కు బలి కాకుండా అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు ఆత్మకూర్ ఎస్ఐ నరేందర్ ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు కేవలం వినోదం, ఆనందం, కోసమే చూడాలి. యువత, విద్యార్థులు ఇప్పుడు పరీక్షల సమయం. కావున చదువు పై దృష్టిసారించాలని ఎస్.ఐ సూచించారు. మండల వ్యాప్తంగా బెట్టింగ్ పై నిఘా నేత్రాలు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు ఇది పరీక్షల సమయం కాబట్టి పిల్లల పై ఒక కన్నేసి వుంచాలనీ వారు తెలిపారు. పోలీసులు, నిఘా నేత్రాలు మండల వ్యాప్తంగా బెట్టింగ్ రాజాల పై ఆత్మకూరు పోలీసు శాఖ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామా లలో బెట్టింగ్ జరిగినట్లయితే వారి వివరాలు 100 కి, లేదా, స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలపగలరు. సమాచారం అందజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును. తాగిన సమాచారం అందజేసిన వారికి పారితోషకం కూడా అందజేయబడుతుంది. కావున ఎవరైనా బెట్టింగ్ కార్య కలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడుననీ ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ వి నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగుతో రైతులు అత్యధిక లాభాలు

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఆత్మకూర్ మార్చి 25 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుముల్ గ్రామ రైతు వేదికలో మంగళవారం రోజు జిల్లా వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో స్థానిక రైతులతో ఆయిల్ పామ్ పంట సాగు గురించి సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగుతో రైతులు అత్యధిక లాభాలు పండించవచ్చని చెప్పారు. ఎక్కువ కాలం ఒకే పంట వేసే పద్ధతికి స్వస్తి చెప్పి పంట మార్పిడికి శ్రీకారం చుట్టాలన్నారు. రైతులు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, మన వద్ద కూడా ఆయిల్ పామ్ అద్భుతంగా పండుతుందని పేర్కొన్నారు. రాబోయే నాలుగైదు నెలల్లో ఇక్కడే ప్రియునిక్ వారి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కూడా ఏర్పాటు కాబోతుందని చెప్పారు. ఆయిల్ పామ్ సాగు చేసుకునే రైతులకి మెయింటెనెన్స్ చార్జీలు, డ్రిప్ వంటివి ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. పంట సాగు అయిన తర్వాత పామ్ ఆయిల్ గింజలను కూడా కంపెనీ వారే కొనుగోలు చేస్తారని ఇతను ఎలాంటి ఇబ్బందులు చెందాల్సిన అవసరం లేదని, ఇందుకోసం ప్రత్యేకంగా ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని చెప్పారు. వరి, ఇతర పంటలలో మాదిరిగా ఈ ఆయిల్ పామ్ సాగులో చీడపీడల బాధలు ఉండవని, మెయింటెనెన్స్ కూడా చాలా తక్కువగా ఉంటుందని చెప్పారు. ఈ ప్రాంతంలో ఎవరైనా రైతులు ఆయిల్ పామ్ సాగు చేయడానికి ఆసక్తి ఉన్నట్లయితే, ఇతర ఏరియాల్లో సాగు చేస్తున్న వారి వ్యవసాయ క్షేత్రాలకు ప్రభుత్వం తరపున తీసుకువెళ్తామని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 5500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతోందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా గత నాలుగేళ్ల కింద ఆయిల్ ఫామ్ వేసి ప్రస్తుతం లబ్ధి పొందుతున్న వెంకటేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి అనే రైతులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఇప్పటికే ఆయిల్ పామ్ పంట వేసి లాభాలను గడిస్తున్నట్లు వెంకటేశ్వర్ రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా రైతులు కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు.

**ఆత్మకూరులో ఆయిల్ పామ్ వ్యవసాయ క్షేత్రం సందర్శన**

ఆత్మకూరు మండల పరిధిలోని బాలకిష్టపూర్ గ్రామ సమీపంలో 50 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న లక్ష్మీకాంత్ రెడ్డి అనే రైతు వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. రైతు ఏ విధంగా ఆయిల్ పామ్ సాగు ఏ విధంగా చేస్తున్నారు, సాగులో ఆయన పాటిస్తున్న పద్ధతుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పంట ఎప్పుడు చేతికి వచ్చే అవకాశం ఉందని ప్రశ్నించగా, తాను పంట వేసి దాదాపు 3 ఏళ్ళు కావస్తోందని మరో ఆరు నెలల్లో పంట కోతకి వచ్చే అవకాశం ఉందని సదరు రైతు బదులిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్, తహసిల్దార్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## సబ్ కి యోజన - సబ్ కి వికాస్ ప్రణాళికలు రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 25 (తీన్మార్ న్యూస్): జిల్లాలో సమగ్ర ప్రణాళికా అమలుకు సంబంధించి "సబ్ కి యోజన - సబ్ కి వికాస్" కింద జిల్లా, మండల ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో సబ్ కి యోజన - సబ్ కి వికాస్" కింద జిల్లా, మండల ప్రణాళికలు రూపకల్పనపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ప్రణాళికలు రూపకల్పనపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా మరియు మండల స్థాయిలో ప్రణాళికా రూపకల్పన ఎంతో కీలకమైనదని, ఇందులో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమర్థవంతమైన అభివృద్ధి చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రజా భాగస్వామ్యాన్ని పెంచి ప్రణాళికలను రూపొందించాల్సిన అవసరాన్ని ఆయన పేర్కొన్నారు. అంతేకాక, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో ఆయా ప్రణాళికలు సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా ఉంచుకుని రూపొందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, స్థానిక వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా అభివృద్ధిని వేగవంతం చేయడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ నరేష్, ఇతర శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు , ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ సాగుతో రైతులకు లాభాలు

**ఉద్యానవన శాఖ అధికారుల సూచనలు పొందాలి**

**ఆయిల్ ఫామ్ సాగు చేస్తే సహకారం అందిస్తాం**

**జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనంతరెడ్డి**






నల్గొండ జిల్లా, మార్చి 25 (తీన్మార్ న్యూస్): ఆయిల్ ఫామ్ సాగుతూ రైతులకు అధిక లాభాలు ఆశించవచ్చని ఉద్యానవన శాఖ అధికారి అనంతరెడ్డి తెలిపారు. మంగళవారం నల్గొండ మండలం దండంపల్లి గ్రామంలో గాదె శ్రీధర్ రెడ్డి ఆయిల్ ఫామ్ తోటలో జిల్లా ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయిల్ ఫామ్ సాగుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతోపాటు ఎకరాకు 4200 రూపాయలు చొప్పున సంవత్సరానికి అందిస్తుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 90 శాతం ఓసీలకు 80 శాతం ప్రకారం సబ్సిడీ అందిస్తుందని ఈ అవకాశాన్ని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ సాగును చేసుకుని అధిక లాభాలు పొందాలన్నారు. ఆయిల్ ఫామ్ నాలుగో సంవత్సరం నుండి ప్రతినెల కాపు వస్తుందని ఈ తోట 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందన్నారు. వచ్చిన దిగుబడిని కొనుగోలు చేయుటకు పతంజలి వారు సూర్యాపేటలో కొనుగోలు సెంటర్ ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ తోటల వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తోటలో అంతర్ పంటలు కూడా సాగు చేసుకోవచ్చున్నారు. ఆయిల్ పాము సాగు చేసుకునే రైతులకు అన్ని రకాలుగా ఉద్యానవన శాఖ సహకారం అందిస్తుందని తెలిపారు. రైతులకు సందేహాలు ఉంటే జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో సందర్శించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గురువారెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి గురుజీ, తోట యజమాని గాదె శ్రీధర్ రెడ్డి, ముత్యాల వెంకటరెడ్డి, రామచంద్రారెడ్డి, పతంజలి సభ్యులు నరేందర్, సంపత్, డ్రిప్ శాఖ సభ్యులు సుబ్బారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహణ

**నిబంధనలు పాటించని కాలేజీలపై చర్యలు తీసుకోవాలి**

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్**



హనుమకొండ, మార్చి 25 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వరంగల్ గ్రేటర్ నగరంలో వేసవిలో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు జూనియర్ కాలేజీల పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ, రాంనగర్ సుందరయ్య భవన్ లో డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. ప్రతి విద్యార్థికి మానసిక ప్రశాంతత అవసరమని డాక్టర్లు చెబుతున్న అవేమీ పట్టించుకోకుండా ప్రైవేటు జూనియర్ కాలేజీలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేయడం కోసం కోచింగ్ ల పేరుతో క్లాసులు నిర్వహించి విద్యార్థులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని, ప్రైవేటు కాలేజీలకు ర్యాంకులే కావాలి తప్ప విద్యార్థుల ఆరోగ్య అవసరం లేదని, కోచింగ్ ల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తుంటే జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారో ప్రశ్నించారు. ఇంటర్ విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ప్రకటించిన బోర్డు ప్రైవేటుగా కోచింగ్ నిర్వహిస్తున్న కాలేజీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఇంటర్ ప్రథమ సంవత్సరం పూర్తి అయిన విద్యార్థులకు సెకండ్ ఇయర్ క్లాసులు నిర్వహిస్తున్నారని, ముందస్తుగా క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజులు కట్టాలని వేధిస్తున్నారని, ఇంటర్ బోర్డు షెడ్యూలు ప్రకటించక ముందే అడ్మిషన్లు నిర్వహిస్తూ, ముందస్తు క్లాసులు, కోచింగ్ నిర్వహిస్తున్న ప్రైవేటు జూనియర్ కాలేజి లపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన చేపడతామని డివైఎఫ్ఐ కార్యదర్శి తిరుపతి హెచ్చరించారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి డి. సాంబమూర్తి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, నాయకులు మంద సుచందర్, ఓ,చిరంజీవి, యువన్, కర్ణాకర్, అనిల్, రాజు, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## యువతలో నైపుణ్యాల వెలికితీసే వేదిక యువ ఉత్సవ్: ఠాగూర్ హరీ సింగ్



ములుగు జిల్లా, మార్చి 25 (తీన్మార్ న్యూస్): విద్యార్థులతో పాటుగా యువతలో ఉన్న వివిధ రకాలనైపుణ్యాలు వెలికితీసే వేదికగా నెహ్రూ యువకేంద్రం, మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ ఉత్సవ్ నిలిచిందని తెలంగాణ గిరిజన గురుకులాల ములుగు రీజినల్ కోఆర్డినేటర్ ఠాగూర్ హరి సింగ్ ప్రశంసించారు. జిల్లా కేంద్రంలోని ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్యక్రమ నిర్వాహకులైన నెహ్రూ యువకేంద్ర మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ, పంచప్రాణ్ అనే అంశాలతో ఏడు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. భారత ప్రభుత్వం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచే లక్ష్యంతో చేస్తున్న కృషిలో భాగంగా యువ ఉత్సవ్‌లో విద్యార్థులను భాగం చేస్తున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం చేపడుతున్న కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషకరం అని అన్నారు. యువ ఉత్సవ్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా ములుగు రీజినల్ కోఆర్డినేటర్ ఠాగూర్ హరి సింగ్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యా సంబంధమైన అంశాలతో పాటుగా ఇతర అంశాల్లోనూ నైపుణ్యాలు కలిగి ఉండాలని సూచించారు. ఆయా నైపుణ్యాలను వెలికితీసే విధంగా నెహ్రూ యువకేంద్ర మై భారత్ యువ ఉత్సవ్ నిలిచిందని కొనియాడారు. ఏడు పోటీలలో పాల్గొన్న విజేతలకు అభినందనలు తెలిపారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని ప్రశంసించారు. యువతీ యువకులు ఇలాంటి అవకాశాలు ఉపయోగించుకోవాలని సూచించారు. యువత చదువుతో పాటుగా పోటీ పరీక్షలు, వ్యక్తిత్వ వికాసం అంశాలపై సైతం దృష్టి పెట్టాలని కోరారు. విజేతలుగా నిలిచే విధంగా వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని ఆయన సూచించారు. శ్రీనివాస్ రెడ్డి డి సి ఓ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని అన్నారు. విజేతలకు సర్టిఫికెట్ ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో ఎఫ్ పి ఓ శ్రీధర్, సిడిపిఓ ప్రేమలత, కళాశాల ప్రిన్సిపల్ రేణుక, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ యూత్ క్లబ్ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు

## డాడీస్ రోడ్ ఆప్ స్టిక్కర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



నిజామాబాద్ జిల్లా, మార్చి 25 (తీన్మార్ న్యూస్): డాడీస్ రోడ్ ఆప్ స్టిక్కర్ ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రారంభించారు. అనంతరం డాడీస్ రోడ్ ఆప్ జిల్లా డిస్ట్రిబ్యూటర్ రాపెల్లి రాజలింగం వాహనాలు నడిపే వారికి డాడీస్ రోడ్ ఆప్ స్టిక్కర్ ఎలా ఉపయోగపడుతుందో కలెక్టర్ కి వివరణ ఇచ్చారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డాడీస్ రోడ్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. వాహనాలకు "డాడీస్ రోడ్ ఆప్" క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల ఎనిమిది రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ప్రమాద సందేశం, రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక, లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే "డాడీస్ రోడ్ యాప్" ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రాణాపాయ స్థితి నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే బంధువులకు సమాచారం అందజేస్తుందని తెలిపారు. ఈ యాప్ ద్వారా బ్లడ్ అవసరమైన వైద్య సేవలు వాహనాలు రాంగ్ పార్కింగ్ చేసిన అలర్ట్ మెసేజ్ వస్తుందన్నారు. ఇటువంటి యాప్ తయారు చేసిన యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అనుకోకుండా జరిగిన ప్రమాదాల భారీ నుండి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ ఆప్ క్యూఆర్ స్టిక్కర్ ఉపయోగపడుతుందని అన్నారు. వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డాడీస్ రోడ్ స్టిక్కర్ ను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ టౌన్ డాడీస్ రోడ్ ఆప్ డిస్ట్రిబ్యూటర్ శ్రావణ్ పాల్గొన్నారు.

## గొర్రెల దొంగతనం కేసులో నిందితులు అరెస్ట్



ఆత్మకూర్ మార్చ్ 25 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా అమరచింత మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన కురువ నాగరాజు కి సంబంధించిన గొర్రెలు 22వ తారీకు రోజు రాత్రి అందాదా 11 గంటల సమయంలో చింతరెడ్డిపల్లి గ్రామ శివారులో గల ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర యాపల బావి సురేష్ పొలంలో గొర్రెలను మేపి అట్టి పొలంలోనే ఆపినారు. అయితే మరుసటి రోజు 23వ తేదీన ఆరు గంటల సమయంలో వారి గొర్రెలను మేపడానికి వెళ్లి వెళ్లినప్పుడు గొర్రెల మందలో గొర్రెలు తక్కువగా ఉన్నాయని లెక్కిస్తే 13 గొర్రెలు తక్కువ ఉన్నాయి వాటి విలువ 90000 ఉంటాయని అయితే అనుమానం వచ్చి చుట్టుపక్కల గ్రామాలలో పొలంలో అడగగా వెతకగా ఎక్కడ కనిపించలేదు అయితే వారికి అనుమానం వచ్చి అట్టి పొలం యజమాని అయినా యాపల బావి సురేష్ ను అడగగా సురేష్ తడబడుతూ సమాధానం ఇస్తూ అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నించాడు అని ఫిర్యాదు ఇచ్చారు అట్టి ఫిర్యాదు మేరకు యాపల భావి సురేష్ సుతారెడ్డిపల్లి నివాసి %గా%1 ను విచారించగా మద్యానికి బానిసై విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి కావలసిన డబ్బులు సమకూర్చుకోవడానికి దొంగతనము చేయాలని నిర్ణయించుకున్నాను దాని కొరకు మా పొలంలో ఆపుతున్న గొర్లను దొంగిలించి వచ్చిన డబ్బును విలాసాలకు వాడుకోవాలని నిర్ణయించుకున్నాను దాని కొరకు నాతో పాటు మద్యం సేవించే వారిలో కురువ గోవిందుకురువ చిన్న మల్లేష్, భీమన్న రాజు సహాయంతో గొర్రెలను దొంగలించాలని పథకం వేసి పథకం ప్రకారం 22వ తేదీన రాత్రి సమయంలో గొర్రెలను ఎత్తుకెల్లి ఆటోలో వేసి అక్కడి నుంచి కోస్గి సంతలో అమ్మగా మాకు 90 వేల రూపాయలు వచ్చాయి వాటిని సమానంగా పంచుకున్నామని నిందితులు తెలిపారు. కావున ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ ఆధ్వర్యంలో దొంగలను చేతికించుకొని నిందితుల నుండి 90000 మరియు బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. వాటిని కోర్టులో ప్రవేశపెడతామని ఈ సందర్భంగా మీడియా ముందు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ తెలిపారు.

## అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలింపు

**పక్కా సమాచారంతో పట్టుకున్న జిల్లా అధికారులు**

**రేషన్ బియ్యం అక్రంగా తరలిస్తే కఠిన చర్యలు**



మహబూబాబాద్ జిల్లా, మార్చి 25 (తీన్మార్ న్యూస్): మంగళవారం నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్ లో పిడిఎస్ రేషన్ బియ్యం సుమారు 430, క్వింటాళ్లు అక్రమంగా తరలిస్తుండగా జిల్లా సివిల్ సప్లై అధికారులు ప్రేమ్ కుమార్, సంబంధిత సిబ్బంది కలిసి పట్టుకున్నారు. లబ్ధిదారుల నుండి అక్రమంగా కొనుగోలు చేసి వాటిని క్లీనింగ్ పాలిష్ చేసి వరంగల్ లోని సాయి లక్ష్మి రైస్ మిల్లు ద్వారా అమ్మకాలు జరుపుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరిగితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, క్షేత్రస్థాయిలో నిఘా పెంచి ప్రతి మిల్లులను తనిఖీ చేయడం జరుగుతుందని ఎలాంటి అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. రాజరాజేశ్వరి రైస్ మిల్లు మేనేజర్ గోవర్ధన్ రెడ్డి పై శాఖా పరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రాష్ట్రములో విద్యాశాఖ మంత్రినీ నియమించాలి

**ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్**



హనుమకొండ కేయు, మార్చి 25 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ దగ్గర మీడియా సమావేశం నిర్వహించన అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రములో విద్యార్థి నిరుద్యోగ యువత మద్దతు గెలిచినా కాంగ్రెస్ పార్టీ తెలంగాణా రాష్ట్రనీకి విద్యాశాఖ మంత్రినీ కేటాయించకపోవడం చాలా బాధాకరం అని మంద నరేష్ అన్నారు విద్యార్థుల సమస్యలు చెప్పుకోవడానికి రాష్ట్రములో ఒక్క విద్యాశాఖ మంత్రి నీ కేటాయించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయ్యింది విద్యారంగానికి తీవ్రంగా అన్యాయం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకె దక్కుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రములో విద్యారంగానికి విద్యాశాఖ మంత్రినీ నియమించి విద్యార్థులకు న్యాయం చేయకుంటే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబి ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్ యూనివర్సిటీ నాయకులు సందీప్ దిలీప్ మహేష్ రాంబాబు భద్రన్న సాయి కిరణ్ పాల్గొన్నారు.




# కానరాని ఆర్థిక పునరుత్తేజం!

ఆర్థిక పునరుత్తేజం కోసం భారత రిజర్వ్ బ్యాంక్ వేసుకున్న లెక్కలు తలకిందులు అయ్యాయి. క్షీణిస్తున్న రూపాయి విలువతో ఈ ఏడాది ఆసియాలోకెల్లా బాగా దెబ్బతిన్న కరెన్సీ ఇప్పుడు మనదేననడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక, స్టాక్‌మార్కెట్ కష్టాలు సరేసరి. ఈ మధ్య అవి కూడా తలకిందులు అవుతున్నాయి. భారత్ ఇప్పుడు ఆర్థిక, వాణిజ్య లోటులు రెంటినీ ఎదుర్కొంటోంది. జాతీయ, అంతర్జాతీయ ధరలు పెరుగుతుండడంతో దేశంలో ద్రవ్యోల్బణంపై తన వైఖరిని భారత రిజర్వ్ బ్యాంక్ పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ధరలు ఇలానే పెరుగుతూ పోతే, వృద్ధిపై గట్టి దెబ్బ పడుతుంది. ఆర్బీఐ తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టడం ద్వారా రూపాయి విలువ మరింత పడిపోకుండా చూడాలి. ప్రజల్లో ఆర్థిక లావాదేవీలు పెరగాలి. సత్వర కార్యాచరణ చేపట్టడం ద్వారా ప్రజలకు పనులు కల్పించే పనులు చేయాలి.ప్రజల్లో రూపాయి చలామణి అయ్యేలా చేయాలి. ఉత్పత్తి రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. ధాన్యం నిల్వలు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా చేస్తే తప్ప ఆర్థిక రంగం బలపడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే దేశంలో ఆర్థిక విధానాలు నానాటికి దిగజారుతున్నాయి. కేవలం పన్నులు మీద ఉన్న శ్రద్ధ మరోదానిపై కనిపించడం లేదు. ప్రతిదీ పన్నుల కింద జమకట్టం, బ్యాంకుల వడ్డింపులు, వడ్డీల తీరు కారణంగా సామాన్యులకు జీవించడం కష్టంగా మారుతోంది. ప్రభుత్వం ఉన్నది పన్నులు వసూలు చేయడానికి తప్ప ప్రజల కోసం కాదని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రుజువు చేసుకున్నాయి. డిల్లీలో కూర్చుని లెక్కలు వేయకుండా ప్రజల ఆర్థిక స్థితిగతులను లెక్కలు వేస్తే ఆర్థిక పరిస్థితి ఏంటన్నది చూడాలి. బంగారం కొనడానికి లేదు. పుస్తెలు చేయించాలంటేనే భయపడే రోజులు దాపురించాయి. అదేపనిగా బంగారం,వెండిధరలు పెరిగి పోతున్నాయి. భూములు అందుబాటులో లేవు. అలాగే ఇళ్లు కట్టుకునే వీలు లేదు. ఆహార ధాన్యాలు కొనే ధైర్యం లేదు. తిండి తినడం కూడా భయంగా మారింది. బ్యాంకులు ఎగవేతదారులను వదిలి సామాన్యుల వెంట పడుతున్నాయి. ఇలా అన్ని విధాలా ధరలు పెరిగిపోతున్నా..పాలకులు పట్టించు కోవడం లేదు. సరికదా అభివృద్ధికి ఇదే సూచిక అని చంకలు గుద్దుకుంటున్నారు పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు కూడా ప్రజల జీవనంపై తీవ్రప్రభావం చూపుతోంది. ఉక్రెయిన్ యుద్ధ ప్రకంపనలు ప్రపంచమంతటినీ తాకుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కూడా మనపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అక్కడి సెగ ఇక్కడి మన స్టాక్ మార్కెట్లు, మదుపరులు, ఆర్థిక విధాన నిర్ణేతలు ఇలా ప్రతి ఒక్కరికీ తగులుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై భారం పడనుంది. ఇప్పటికే స్టాక్ మార్కెట్ల పతనం, ఎన్నడూ లేనట్టు డాలర్‌కు 85 రూపాయల స్థాయికి కరెన్సీ విలువ క్షీణించడం, పెరగనున్న చమురు ధరలు వెక్కిరిస్తున్నాయి. అనేక అవాంతరాల మధ్య క్రమంగా కోలుకుంటోందని భావిస్తున్న దేశ ఆర్థికరంగం రానున్న రోజుల్లో ఇంకెంత ఒత్తిడికి గురవుతుందోనని ఆందోళన కలుగుతోంది. ద్రవ్యోల్బణం పెరుగుతుండడం మన ఆర్థిక విధాన నిర్ణేతలకు సవాలు కానుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కూడా పడిపోతోంది. చమురుకు తోడు వంటనూనెలు ఉన్నాయి. ప్రపంచం లోసన్‌ఫ్లవర్ నూనెలో అయిదింట నాలుగొంతులు రష్యా, ఉక్రెయిన్‌ల ఉత్పత్తి కావడం గమనించాలి. మన సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతుల్లో 90 శాతం ఆ రెండు దేశాల నుంచే వస్తాయి. పామాయిల్, ఆవనూనెల ధరలు ఇప్పటికే పైకి చూస్తున్నాయి. మన దగ్గర ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్నా వాణిజ్య పరంగా వాటిని ఎగమతులు చేసుకునే వ్యూహాలు కానరావడం లేదు. పసుపు, మిర్చి,అల్లం, వెల్లుల్లి, బియ్యం, పత్తి వంటి వాణిజ్య పంటలను అత్యధికంగగా ఎగుమతి చేసుకునే విధానాలు రూపొందాలి. మన ఎగుమతులను సమీక్షించకుండా అదే పనిగా దిగుమతులు పెరిగితే ద్రవ్యోల్బణం పెరగడమే గాకుండా రూపాయి మారకవిలువ కూడా పెరగడం ఖాయం. వంటనూనెలు మరింత ప్రియం కానున్నాయి. కీలకమైన ఈ ఇంధనాల ధరలు ఇలా పెరిగిపోతుండడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. ధరలు ప్రజల శక్తికి మించి పెరుగుతున్న చోట సామాజిక సంక్షోభం తలెత్తనుంది. నిత్యావసర సరకులు కొనుక్కోలేని అశక్తత ఏర్పడి అది అశాంతిని సృష్టించి వీధుల్లో అలజడికి కారణం అవుతుంది. ఈ కారణంగగా మన దేశీయ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయడం తప్పనిసరి. అలాగే ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా ఆర్థిక కార్యకలాపాలు సాగాలి. ఎగుమతులను పెంచాలి. ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచాలి. అమ్మకాలతో లాభం లేదని గుర్తించాలి. ఇవేవీ చేయ కుండా ఎన్ని కసరత్తులు చేసినా లాభం లేదని గమనించాలి. ఆర్తిక వ్యవస్థ చిన్నాభిన్నం కాకముందే పాలకులు మేల్కోవాలి. లేకుంటే పరిస్థితి సామాజిక సంక్షోభానికి దారితీయగలదని గుర్తించాలి. మనం పండిస్తున్న మిర్చి, పసుపు, పత్తి లాంటి పంటలకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించాలి. ఇక్కడి ఉత్పత్తులు ప్రజలకు చేరాలి. ప్రభుత్వం సరైన మార్కెంటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గితే తప్ప రియల్ రంగం పుంజుకోదు. ఇవన్నీ ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే తప్ప ఆర్థికరరంగం గాడిన పడదు.

# పీఎం కిసాన్ సమ్మాన్‌లో అనర్హుల ఏరివేత ప్రక్రియ

## ఇప్పటికే రూ.416 కోట్లు రికవరీ చేశాం

## లోక్‌సబకు వెల్లడించిన మంత్రి చౌహాన్

**న్యూఢిల్లీ,మార్చి 25 :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో అనర్హుల ఏరివేతను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, చట్టబద్ధ పదవుల్లో ఉన్నవారు అనర్హులు. అయితే దీనికింద లబ్ధిపొందితే వారి నుంచి రికవరీ చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం సూచించింది. ఈ పథకం ద్వారా లబ్ధిపొందే రైతుల కోసం రిజిస్ట్రేషన్ పక్రియ నిరంతరం కొనసాగు తుందని, పీఎం-కిసాన్ అన్‌లైన్ పోర్టల్‌లో స్వయంగా రిజిస్టర్ చేసుకోవచ్చని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. దీనిని రైతులకు ఉపయుక్తంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోన్నది. ఈ క్రమంలో ఇప్పటి వరకు అనర్హుల నుంచి రూ.416 కోట్లు రికవరీ చేసినట్లు-శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పీఎం కిసాన్ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికి రూ.6వేలను మూడు విడతల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. 2019లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 19 విడతల్లో రూ.3.68లక్షల కోట్లు- రైతుల ఖాతాల్లో జమ చేశామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అయితే, ఈ పథకం ప్రారంభంలో స్వీయ ధ్రువీకరణ ఆధారంగా లబ్ధిదారుల పేర్ల నమోదుకు అనుమతించారు. ఇప్పటికే 100శాతం ఆధార్ సీడింగ్ పూర్తిచేయగా.. ఆధార్, ఆదాయపన్ను శాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖల వద్ద ఉన్న సమాచారంతో అనర్హులను ఏరివేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో గుర్తించిన అనర్హుల పేర్లను బట్టి వారి నుంచి రికవరీ చేస్తున్నారు.

# కీచకుడు దొరికాడు

## ఎంఎంటీఎస్ రైల్లో యువతి ఘటనలో నిందితుడు గుర్తింపు



**హైదరాబాద్, మార్చి 25:** సికింద్రాబాద్ ఎంఎంటీఎస్ రైల్లో యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడిన నిందితుడిని పోలీసులు గుర్తించారు. నిందితుడు మేడ్చల్ జిల్లా గౌడవెల్లికి చెందిన జంగం మహేష్‌గా గుర్తించారు. రైల్లో లైంగిక దాడికి యత్నించింది అతడే అంటూ ఫొటో ఆధారంగా బాధితురాలు గుర్తించింది. జంగం మహేష్ ఫొటో ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు మేడ్చల్ జిల్లాలోని గౌడవెల్లికి వెళ్లారు. ఏడాది క్రితమే మహేష్‌ను భార్య వదిలివేసింది. తల్లిదండ్రులు కూడా చనిపోవడంతో మహేష్ ఒంటరిగా జీవిస్తున్నాడు. గంజాయికు బానిసైన మహేష్‌ను పాత నేరస్తుడని పోలీసులు తేల్చారు. ప్రస్తుతం మహేష్ పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.




# అసెంబ్లీకి ముట్టడికి న్యాయవాదుల యత్నం



**హైదరాబాద్,మార్చి 25:** తెలంగాణ అసెంబ్లీ దగ్గర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. నిన్న న్యాయవాది హత్య ఘటనపై నిరసనగా అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు. అడ్వేకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వైపు దూసుకువెళుతున్న న్యాయవాదులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, న్యాయవాదుల మధ్య తోపులాట జరిగింది. గన్‌పార్క్ వద్ద న్యాయవాదులను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసలు తెలిపారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరు గుతున్న నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకుని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. గన్‌పార్క వద్ద నిరసన తెలియజేయడానికి వచ్చిన సమయంలో న్యాయవాదులు.. పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎర్రబాపు ఇజ్రాయెల్ అనే న్యాయవాదిని ప్రత్యర్థి కక్షిదారు హత్య చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు హైకోర్టు బార్ అసోసియేషన్ పేర్కొంది. ఇందుకు నిరసనగా మంగళవారం హైకోర్టులో విధులు బహిష్కరిస్తున్నట్లు పేర్కొంది. అయితే హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ యథావిధిగా కొనసాగుతుందని పేర్కొంది.

# పోలీసు విచారణకు రీతుచౌదరి గైర్హాజరు

## కోర్టును ఆశ్రయించిన విష్ణుప్రియ



**హైదరాబాద్, మార్చి 25:** బెట్టింగ్ యాప్స్‌పై విచారణ కొనసాగుతుంది. ఈక్రమంలో బెట్టింగ్ యాప్స్ వ్యవహారానికి సంబంధించి తమ ఎదుట విచారణకు రావాలంటూ రీతూ చౌదరి, విష్ణుప్రియకు ఇప్పటికే పోలీసులు నోటీసులు ఇచ్చారు. గత గురువారం ఇద్దర్నీ కూడా పోలీసులు విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. అలాగే మరోసారి విచారణకు రావాలని ఇద్దరికి సమాచారం ఇచ్చారు. మంగళవారం ఉదయం 11 గంటలకు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు హాజరుకావాలంటూ చెప్పగా... ఇప్పటి వరకు విష్ణుప్రియ, రీతూ చౌదరి విచారణకు రాలేదు. ఓవైపు విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇచ్చినప్పటికీ యాంకర్ విష్ణుప్రియ మాత్రం హైకోర్టులో పిటిషన్ వేశారు. తనపై మియాపూర్ పోలీస్‌స్టేషన్‌తో పాటు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో బెట్టింగ్ వ్యవహారానికి సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయని, ఈ రెండింటినీ క్వాష్ చేయాలంటూ హైకోర్టులో యాంకర్ పిటిషన్ వేశారు. మంగళవారం మధ్యాహ్నం తర్వాత విష్ణుప్రియ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో కోర్టు ఆదేశాల మేరకు విష్ణుప్రియ విషయంలో ముందుకు వెళ్లాలని పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే యూట్యూబర్ రీతూ చౌదరిని కూడా విచారణకు రావాల్సిందిగా పంజాగుట్ట పోలీసులు స్పష్టం చేయగా.. ఇప్పటి వరకు కూడా ఆమె విచారణకు రాలేదు. గతంలో విచారణకు రావాలని నోటీసులు ఇచ్చినప్పుడు కూడా రీతూ చౌదరి మూడు గంటలకు హాజరయ్యారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని చెప్పినప్పటికీ రీతౌ చౌదరి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలో ఆమెకు మరోసారి నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఆధార్ తరహాలో హెల్త్ డిజిటల్ కార్డులు

## ఏడాదయినా కార్యరూపం దాల్చని పథకం




**హైదరాబాద్, మార్చి 25 :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆధార్ కార్డు తరహాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏడాది కింద ప్రకటించారు. అయినా నేటికీ అది కార్యరూపం దాల్చలేదు. ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని కెసిఆర్, రేవంత ప్రకటించినా ఇద్దరూ మాటతప్పారు. గతేడాది జులై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులను ఇస్తామని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం, ప్రజలు గర్వించేలా పనిచేస్తామన్నారు. ఆధార్ నెంబర్ తరహాలో ఒక్కో పౌరుడికి స్మార్ట్ కార్డు వంటి హెల్త్ ప్రొఫైల్ కార్డు ఇస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన చికిత్స అందించేందుకు వీలుగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును ప్రత్యేక నంబర్‌తో అనుసంధానం చేయనున్నారు. హెల్త్ ప్రొఫైల్ కార్డుపై ఉన్న నెంబర్ గానీ.. పేరు గానీ ఎంటర్ చేయగానే.. ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య సేవల వివరాలు తెలుస్తాయనా అన్నారు. దీని వల్ల వారు ఏ వైద్యుడిని సంప్రదించినా.. వారివారి ఆరోగ్య స్థితిగతులను వెంటనే తెలుసుకునే వీలు ఉంటుందని.. మెరుగైన వైద్యసేవలు పొందేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. కానీ ఏడాది గడిచింది. దీనిపై అడుగు ముందుకు పడలేదు. కనీసం చర్చ లేదు. ఎక్కడా కార్యాచరణ కానరావడం లేదు.

# ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాలు

## తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం



**హైదరాబాద్, మార్చి 25 :** తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగు తోంది.. ఓ వైపు ఎండలు ఠారెత్తిస్తున్నా యి. మరోవైపు అక్కడక్కడ చెదురుమ దురు వర్షాలు కురుస్తున్నాయి.. ఓ వైపు ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు.. రెండు మూడు రోజుల నుంచి తగ్గిన ఉష్ణోగ్రతలతో కాస్త ఉపశమనం పొందుతున్నారు. ఈ క్రమంలో వాతావ రణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అలాగే.. కొన్ని ప్రాంతాల్లో ద్రోణి ప్రభావంతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.. తెలంగాణలో 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశ ముందని వాతావరణ శాఖ తెలిపింది. గరిష్టంగా అదిలాబాద్‌లో 38.3 కనిష్టంగా హైదరాబాద్‌లో 33.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, ఖమ్మం, మహబూబ్ నగర్ లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఆదిలాబాద్..38.8, నిజామాబాద్..37.8, భద్రాచలం..37.2, ఖమ్మం..37.2, మహబూబ్ నగర్..35.6, నల్లగొండ..35.5, రామగుండం..35, మెదక్..34.6, హనుమకొండ..34.5, హైదరాబాద్..33.6 డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. ఏపీలో ఠారెత్తిస్తున్న ఎండలు..మంగళవారం ఏపీలోని 52 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. నేడు శ్రీకాకుళం జిల్లా -8, విజయనగరం జిల్లా-10, పార్వతీపురంమన్యం జిల్లా-12, అల్లూరి సీతారామరాజు జిల్లా-6, కాకినాడ-5, తూర్పుగోదావరి-6, ఏలూరు-2, ఎన్టీఆర్ జిల్లా 3 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉంది. సోమవారం అనంతపురం జిల్లా నాగసముద్రంలో 39.9ళీ%జ%, వైఎస్సార్ జిల్లా అట్లూరు 39.8, చిత్తూరు జిల్లా నింద్ర 39.7ళీ%జ%, నంద్యాల జిల్లా దొర్నిపాడు 39.6ళీ%జ%, ప్రకాశం జిల్లా గుంటుపల్లి 39.2 అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. అలాగే మూడు మండలాల్లో వడగాల్పులు వీచాయి. వేసవి అకాల వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరావతి వాతావరణ కేంద్రం సూచించింది.

# జాతీయ జలవిధానంపై స్పష్టత రావాలి

## నదుల అనుసంధానం ఎజెండా కావాలి




**న్యూఢిల్లీ,మార్చి 25 :** వేసవి వస్తోందంటే ఏటా నీటికి కటకటలు తప్పడం లేదు. మంచినీటికి దిక్కు ఉండడం లేదు. గత యేడాది భారీగా వర్షాలు కురిసినా ఇప్పుడు పల్లెలు, పట్టణాల్లో మళ్లీ నీటి కొరతకు సంబంధించిన ఆందోళనలు కానవస్తున్నాయి. నదీజలాల విషయంలో జాతీయ విధానం తీసుకుని రావడంలో పాలకులు విఫలమయ్యారు. దేశంలోని నదీజలాల లభ్యత, పంపకాలను పరిశీలిస్తే జాతీయ జలవిధానం అవసరమన్న విషయాన్ని కేంద్రం గుర్తించడం లేదు. ఈ దేశంలో ఉన్న జలాలపై దేశ ప్రజలందరికి సమాన హక్కులు ఉండాలి. రైతులకు సమాన వాటా రావాలి. ఎగువ రాష్ట్రాలే నీటిని ఒడిసి పట్టుకుని దిగువ రాష్ట్రాలకు మొండిచేయి చూపే విధానం పోవాలి. లేకుంటే భవిష్యత్‌లో మరిన్ని సమస్యలు రాగలవు. అలాగే నీటిని ఒడిసి పట్టే విధానాలు విస్మరించడం వల్ల ఏటా మంచినీటి కొరతలు వేదిస్తున్నాయి. దీంతో సాగు,తాగునీటికి ఏటా కటకట తప్పడం లేదు. జాతీయ జలవిధానం రూపొందించి నదీ జలాల సమగ్ర వినయోగం జరిగివుంటే దేశంలో కరవు తాండవించేది కాదు. ఇప్పటికే కావేరీ జలాల విషయమై కర్ణాటక, తమిళనాడు సిగపట్లు పడుతున్నాయి. ఈ సమస్య రాగానే ఉభయారాష్ట్రాలు భగ్గుమంటున్నాయి. కృష్ణా నదీ జలాల పంపిణీలో ఉభయ తెలుగు రాష్ట్రాలకూ అన్యాయం జరిగింది. కర్నాటక పైన ఆల్మట్టి, నారాయణపూర్ రిజర్వాయర్లు కట్టడంతో కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది. వరదలు వస్తే తప్ప నీరు రాని దుస్థితి ఏర్పడింది. తాజాగా ఇప్పుడు కృష్ణాలో తాగునీటి అసవరాలకు కూడా నీరు అందని దుస్థితి ఏర్పడింది. ఈ రకమైన వివాదాల్ని మున్ముందు నివారించే దిశగా కేంద్రం, ట్రిబ్యునళ్లు సహకరించాలి. తుదితీర్పు వచ్చేలోగా తెలుగు రాష్ట్రాలు సమర్థ వంతమైన వాదనతో తమ న్యాయమైన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇవన్నీ పరిష్కారం కావాల్సిన సమయంలో కేంద్రం కూడా సవ-ుభావనతో ఉండాలి. ఆల్మట్టి,నారాయణపూర్‌లను కట్టుకుని నీటిని వాడుకుంటున్న కర్నాటక తీరువల్ల కిందికి చుక్కనీరురాని పరిస్థితి ఏర్పడింది. అందుకే సుప్రీం కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ప్రస్తుతానికి అమల్లో ఉన్న బచావత్ కేటాయింపులను ప్రాజెక్టులవారీగా, రాష్ట్రాల వారీగా పుఃనపంపిణీ చేయాలని ఏపీ, తెలంగాణలు డిమాండ్ చేస్తున్నాయి. కావేరీ విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు కర్నాటక నీటిని అంతా వాడుకుంటే తమిళనాడు గతేం కానుందన్నది అందరికి తెలిసిందే. ఈ దశలో కేంద్రం నదీజలాల పంపిణీని సీరియస్‌గా తీసుకోవాలి. ఇది జాతీయ సమస్యగా చూడాలి. తక్షణ సమస్యగా పరిగణించాలి. కావేరీ, కృష్ణా వివాదాలు ముదరక ముందే ఓ నిర్ణయం తీసుకుని జాతీయ జలవిధానానికి శ్రీకారం చుట్టాలి. భవిష్యత్ యుద్ధాలకు అడ్డుకట్ట వేయాలి. తెలంగాణ సిఎం కెసిఆర్ చెప్పినట్లుగా నదీజలాల లభ్యతను దృష్టిలో పెట్టుకుని అనుసంధానానికి పూనుకోవాలి. ఎపిలో పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణాకు తరలించే బృహత్తర పథకం సాగింది. దీంతో ఆ రాష్ట్రంలో కృష్ణాడెల్టాలో సమస్య రాకుండా చూసుకున్నారు. ఇదో ఉదాహరణ మాత్రమే. అలాగే కాళేశ్వరం పూర్తయితే తెలంగాణ కూడా సస్యశ్యామలం కాగలదు. కేంద్రం వీటిని పరిశీలించి జాతీయ జలవిధానం అనుసరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం నిల్వ ఉన్న కృష్ణానీటిని వాడుకునే సందర్భంగా ఇటీవల కృష్ణా యాజమాన్య బోర్డు తీర్పుతో అటు తెలంగాణ, ఇటు ఎపి కొంత అసహనం వ్యక్తం చేశాయి. ఉమ్మడి రాష్ట్రంలో నీరు ఎటు ఎంత పోతున్నదన్న ప్రశ్న ఉత్పన్నం కాలేదు. కానీ విభజన తరవాత ఇప్పుడు లెక్కటు పక్కాగా తీయడంతో తెలంగాణ వాటా దక్కించుకునే స్థితి వచ్చింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన పిమ్మట వెలువడిన ఈ తీర్పు మరింత ఎక్కువ స్థాయిలో రెండు రాష్ట్రాలనూ నష్టపరిచే రీతిలో ఉంది. కొత్త రాష్ట్రం ఏర్పడి, నదీజలాల్లో కొత్త వాటాదారు వచ్చినపుడు నదీ జలాల వాటాదారులందరికీ దామాషాగా తిరిగి తమతమ హక్కు లెంతవరకో పునర్నిర్వచించాల్సి ఉంది. అయితే ఇక్కడ ఆ న్యాయన్ని పాటించకుండా పాత రాష్ట్రంలో ఉన్న వాటాను ఇద్దరు పంచుకోవాలని చెప్పడం సరికాదు. ఎగువ రాష్ట్రాలను విడిచిపెట్టి, దిగువ రాష్ట్రాలను పాత లెక్కల్లోనే తేల్చుకోమనడం అన్యాయం కాక మరోటి కాదు. దీనిని పంచుకోవాల్సి వస్తే ట్రిబ్యునల్ అవసరమే లేదు. వర్షపాతం తగ్గి, నదీజలాల లభ్యతలో కొరత ఉండడం సాధారణంగా మారినప్పుడు అందుకు తగ్గట్టుగా న్యాయంగా, స్పష్టంగా పంపిణీ జరగాల్సిన అవసరాన్ని ట్రిబ్యునల్ గమనంలోకి తీసుకున్నట్టు లేదు. బ్రిజేష్ ట్రిబ్యునల్ లో కౌంటర్ దాఖలు చేయడం ద్వారా కేంద్రం రెండు తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేసింది. ఉమ్మడి ఏపీ విభజనతో నదీ పరీవాహక రాష్ట్రాలుగా ఉన్న మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఏపిలకు సమాన హక్కులు ఉండాలి. నీటి పంపిణీ పంచాయతీ నుంచి మహారాష్ట్ర, కర్నాటకలను ట్రిబ్యునల్ మినహాయించడం సహజ న్యాయ సూత్రాలకు, అంతర్జాతీయ నీటి చట్టాలకు పూర్తి విరుద్ధం. బ్రిజేష్ ట్రిబ్యునల్ అవలంబిస్తున్న ధోరణి, అది చేపట్టిన విచారణ మొదటి నుంచీ ఎగువ రాష్ట్రలకు అనుకూలంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకంగా సాగింది. మిగులు జలాలపై దిగువ రాష్ట్రమైన ఉమ్మడి ఏపీకి బచావత్ అవార్డు పూర్తి హక్కులు కల్పించగా బ్రిజేష్ ట్రిబ్యునల్ మిగులు జలాల్లో ఎగువ రాష్ట్రాలకు వాటా ఇచ్చి తన అశాస్త్రీయ విధానంతో ఏపీకి తీరని అన్యాయం చేసింది. ఈ అన్యాయంపై ఇంకా పేచీలు కొనసాగుతున్నాయి. నీటి లభ్యత లేని సమయంలో ఎగువ రాష్ట్రాలు తమకు కేటాయించిన నీటిని వాడుకుంటే కిందికి చుక్కరాదు. దిగువ రాష్ట్రం అనివార్యంగా నష్టపోవాల్సిందే. కొత్తగా తెలంగాణ ఏర్పడ్డ కారణంగా ఇప్పుడు నీటిని అన్ని రాష్ట్రాలు సమానంగా పంచుకునేలా తీర్పు ఉండాలి. అప్పుడే న్యాయం జరగగలదు. తెలంగాణ, ఆంధ్ర సమస్యగా ఉద్వేగాలతో ముడిపెట్టకుండా రెండు తెలుగు రాష్ట్రాలు సమన్వయంతో పని చేయాలి.




# పెట్రోల్, డీజిల్‌లను జిఎస్టీ పరిధిలోకి తేవాలి

## ఎక్సైజ్ సుంకాలు తగ్గించుకోవాల్సిందే

### పన్నులపై ప్రభుత్వాలు సమీక్షించుకోవాలి

**న్యూఢిల్లీ,మార్చి 25 :** పన్నుల వ్యవస్థలో సహేతుకమైన మార్పులు చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ జనాన్ని దోచుకోడం మానుకోకుంటే సమాజంలో అస్థిరతకు కారణం కాగలదు. పెట్రోల్, డీజెల్, వంటగ్యాస్‌పై పన్ను అక్కడికక్కడే చేతికి వచ్చి ఖజానాలను నింపుతాయి కాబట్టి వాటిని తగ్గించుకోడానికి పాలకులు వెనకాడుతున్నారు. అనుత్పాదక రంగాలకు అతిగా ఖర్చు పెట్టడం మానుకోవాలి. ఓట్లను రాబట్టే పథకాలను పక్కన పెట్టాలి. వస్తు, సేవల పన్ను నుంచి పెట్రోల్, డీజెల్‌ను మినహాయించడంలో ఆంతర్యం వాటి మీద తాము ఎప్పుడుబడితే అప్పుడు పన్నులను విధించి రాబడి పెంచుకోవాలన్న దురుద్దేశ్యం తప్ప మరోటి కానరాదు. ఇంధన ధరలను అదుపు చేయడంతో పాటు, సామాన్యులకు కూడా ధరలు అందుకునేలా ఉండాలి. పెట్రోట్, డీజెల్‌పై కేంద్రం వసూలు చేస్తున్న ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించుకోడం సరైన నిర్ణయంగా గుర్తించాలి. అదేపనిగా పన్నుల రూపంలో ప్రజలను దోచుకోవడం తగదని గుర్తించాలి. అసలే ఆర్థిక సంక్షోభంలో ఉన్న ప్రజలపై భారాలు మోపడం సరికాదని పాలకులు గమనించాలి. పెట్రోలులపై ఎక్సైజ్ సుంకాన్ని కేంద్రం తగ్గించుకుంటేనే ఆ మేరకు వీటి ధరలు తగ్గి ప్రజలకు కొంతమేర ఉపశమనం కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం విధించే స్పెషల్ సుంకాలలో రాష్ట్రాలకు వాటా వుండదు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తన ఆదాయానికి ఈ స్పెషల్ సుంకాల విధింపుపై ఆధారపడడం ఎక్కువైంది. ఇలాంటి సుంకాలతో భారం మోపే బదులు పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవడం మంచిది. కానీ తాజాగా ఎంపిల జీతభత్యాలను, పెన్షన్లు పెంచుకున్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. పెట్రోల్ చిల్లర ధరలో 54 శాతం కేంద్ర, రాష్ట్రాలు విధించే పన్నుల కిందే పోతుంది. అలాగే డీజెల్ ధరలో 49 శాతం ఈ పన్నులే వుంటాయి. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌పై ప్రతి లీటర్ వద్ద రూ. 32.9 మేరకు ఎక్సైజ్ సుంకాన్ని వసూలు చేస్తున్నది. అలాగే డీజెల్ మీద రూ. 31.8 తీసుకుం టున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే అమ్మకపు పన్ను లేదా విలువ ఆధారిత పన్నులు ఇందుకు అదనంగా వుంటాయి. జిఎస్టీ పేరుతో ఇప్పటికే వాయింపులు ప్రజలు తట్టుకోలేక పోతున్నారు. నేలవిడిచి సాము చేసే పద్దతిని విడనాడాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజెల్‌పై తాము వసూలు చేసే పన్నులను గణనీయంగా తగ్గించుకోగలిగితే ప్రజలపై భారం తగ్గి వాటిని సునాయాసంగా కొనుగోలు చేయగలుగుతారు. దేశంలో వినియోగిస్తున్న చమురులో 85 శాతం దిగుమతి చేసుకుంటున్నదే. దేశీయంగా చమురు ఉత్పత్తిని పెంచే ప్రయత్నాలేవీ ఫలించలేదు. ప్రభుత్వరంగ సంస్థ అయిన ఓఎన్‌జిసి కష్టపడి శోధించిన చమురు, గ్యాస్ నిక్షేపాలను పూర్తి స్థాయిలో వెలికి తీయకుండానే ఈ రంగంలో ప్రైవేటుకు అవకాశం కల్పించారు. దానితో ప్రైవేటు కంపెనీలకు మేలు చేసిన వారు అవుతున్నారు. ఈ లెక్కన త్వరలోనే దేశంలో పెట్రోల్, డీజెల్ ధరలు కనీసంగా రూ.115 లకు చేరే ప్రమాదమున్నది. ప్రభుత్వాలు తమ దోపిడీ విధానాలను పక్కన పెట్టి ప్రజలను పన్నుల భారం నుంచి తప్పించాలి. దుబారా తగ్గించుకోవడం చేయాలి.

## పేదరిక నిర్మూలనకు కృషి జరగాలి

### ఐక్యరాజ్యసమితి సూచనలు శిరోధార్యం కావాలి

**న్యూఢిల్లీ,మార్చి25 :** మనిషి ఎదుగడానికి అభివృద్ధి మార్గాలు తెరిచి పెట్టడమే పేదరిక నిర్మూలన పథకాల లక్ష్యం కావాలని ఐక్యరాజ్య సమితి ఘోషిస్తున్నది. ఈ భావనతోనే అభివృద్ధి వ్యూహాలకు రూపకల్పన చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర పాలకులకు ప్రచారార్భాటమే తప్ప పేదరిక నిర్మూలన పట్ల చిత్తశుద్ధి ప్రకటించలేదు. అందుకే ప్రజలకు దానిపై ఆసక్తి కూడా క్రమంగా తగ్గుతూ వస్తోంది. బడ్జెట్ అంటే సంవత్సరానికొక్కమారు ప్రభుత్వాలు చట్టసభల్లో ప్రవేశపెట్టే తద్దినంగా ప్రజలు భావించే స్థితి వచ్చిందంటే దానికి కారణం పాలకులు వాటిని వాస్తవ పరిస్థితులకు దూరంచేసి అంకెల గారడీగా మార్చడమే. పేదల సంక్షేమానికి పెద్దపీట వేయడం, వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు జవజీవాలు సమకూర్చడం, కులవృత్తులకు ఆలంబన, గ్రామీణ సమాజాన్ని అభివృద్ధి కాముకమైనదిగా చూడటం మొదలైనవన్నీ ఆర్థిక ప్రగతికి దోహద పడతాయి. పదేళ్లపాటు నిరాఘాటంగా పాలన చేసిన కాంగ్రెస్ దేశాన్ని, రాష్ట్రాలను సర్వనాశనం చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దిగజారింది. కులవృత్తులకు ప్రాధాన్యం లేకుండా పోయింది. చిన్ననీటి పారుదల రంగం వట్టి పోయింది. ప్రాజెక్టులు, మేఘమధనం పేరుతో ఉమ్మడి ఎపిని దోచుకుతిన్నారు. అయితే ఇలాంటి వారే ఇప్పుడు గగ్గోలు పెడుతన్నారు. గతంలో బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా చూపించడం ఖర్చుల్లో కోతలు పెట్టడం ప్రభుత్వాల ఘన కార్యాలుగా చెప్పుకున్నారు. బడ్జెట్‌లో తాయిలాలు ప్రకటించడం, భారాలు తరువాత వేయడం కూడా మరో ఎత్తుగడ వేయడం కాంగ్రెస్ హయాంలో జరిగిందని చెప్పడానికి అనుమానాలు అక్కర్లేదు. వార్షిక బడ్జెట్‌లో ఇలాంటి విన్యాసాలన్నిటినీ గతంలో ప్రదర్శించారు. బడ్జెట్ అంకెలకూ వాస్తవ ఖర్చులకూ సంబంధం లేకుండా ప్రభుత్వ వ్యవహారాలు నడిచాయి. సామాజికాభివృద్ధిని ఆర్థిక కోణంలోనే చూడలేము. పారిశ్రామికాభివృద్ధి ఒక్కటే కొలమానం కాదు. సమాజ సంపూర్ణ వికాసమే అసలైన అభివృద్ధి అని గుర్తిస్తేనే ముందుకు సాగుతాం. గ్రామీణ శ్రామిక సమాజ శక్తియుక్తులను సంపూర్ణంగా వినియోగంలోకి తేవడానికి బృహత్ ప్రయత్నం సాగడం ముఖ్యం. అభివృద్ధి ముసుగు తొడిగిన విదేశీ ఆర్థికవేత్తల సలహాలు, ఆధునికత పేర అడుక్కు తెచ్చుకున్న ఆర్థిక నమూనాలు కాదు మనకు కావలసింది. మన సమస్యలకు మన దేశీ య విధానాలలోనే పరిష్కారం సాధించాలన్న దృక్పథంతో ముందుకు సాగుతున్న తీరు ముదావహం. రైతులు, గొర్రెల పెంపకం దారులు, చేపలు పట్టేవారు, కంసాలి, కమ్మరి, వడ్రంగి వంటి విశ్వకర్మవర్గీయులు, నేతపనివారు– ఇట్లా సమస్త వృత్తుల సమాహారమే గ్రామీణ సమాజం. వీరందరికి కులవృత్తులలో తరతరాలుగా పెంపొందించుకున్న అపారమైన నైపుణ్యం ఉంటుంది. ఉన్నత విద్యావంతులు కూడా వృత్తి నైపుణ్యంలో వీరికి సరితూగ లేరు. గ్రామీణ సమాజంలో అపారంగా ఉన్న మానవ వనరులను, వృత్తి నైపుణ్యాన్ని తగురీతిలో ఉపయోగంలోకి తేవడమే లక్ష్యమని గమనిస్తే తెలిసిపోతుంది. ఓ రకంగా గతంలో కన్నా మేలైన కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇదంతా అభివృద్ధి నిర్మాణంలో భాగంగా సాగుతున్నదని గుర్తించాలి.

# దిగుమతులపై ఆధారపడితే ముప్పే

**న్యూఢిల్లీ,మార్చి25 :** ప్రపంచ సరకుల మార్కెట్లలో రష్యాది ప్రధాన పాత్ర కావడంతో అక్కడి కుదుపులన్నీ మనపై ప్రభావం చూపక మానవు. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద సహజవాయు ఎగుమతిదారు రష్యా. రెండో అతి పెద్ద చమురు ఎగుమతిదారూ ఆ దేశమే. ఆ దేశ జీడీపీలో అయిదోవంతు వీటి పుణ్యమే. ప్రపంచ చమురు దిగుమతుల్లో 12 శాతం రష్యా నుంచే వస్తాయి. ఉక్రెయిన్‌పై రష్యా దాడి మొదలైనప్పటి నుంచి ముడి చమురు ఫ్యూచర్లు 26 శాతం పైగా పెరిగాయి. గత డిసెంబర్‌లో బ్యారల్ 70 డాలర్లున్న అంతర్జాతీయ ముడి చమురు ధర ఇప్పుడు దాదాపు రెట్టింపు అయింది. చమురు అవసరాల్లో 85 శాతానికి దిగుమతులపైనే ఆధారపడ్డ దేశం మనది. ఇప్పుడిక ముడిచమురు దిగుమతి ఖర్చు భారీగా పెరుగుతుంది. చమురు కోసం రష్యాపై ఆధారపడ్డ పాశ్చాత్య దేశాలు తంటాలు పడుతున్నాయి. చమురు ధరల కారణంగా పెరిగే ఆ ఖర్చు ప్రభావం సరకుల రవాణా మీద పడుతుంది. సరకుల రేట్లకు రెక్కలొస్తాయి. ఆహార ధరలు పెరుగుతాయి. గోధుమలు, మొక్కజొన్న, బార్లీ ప్రపంచ ఎగుమతుల్లోనూ రష్యా, ఉక్రెయిన్లది గణనీయమైన పాత్ర. వాటి రేట్లూ పెరుగుతున్నాయి. మన ఎరువుల దిగుమతుల్లో దాదాపు 17 శాతం పొటాష్, 60 శాతం ఎన్పీకే ఎరువులు రష్యావే. ఈ క్రమంలో దిగుమతులపై ఆధారపడ్డ మనం ధరల దాడిని ఎదుర్కోవాల్సి వస్తోంది.

# వాటర్ ట్యాంకర్‌ను ఢీకొన్న కారు

### అక్కడిక్కడే ఇద్దరు మృతి

**సూర్యాపేట,మార్చి 25 :** సూర్యాపేట హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అనంతగిరి మండలం శాంతినగర్ పరిధిలో హైవేపై మొక్కలకు నీళ్లు కొడుతున్న నీళ్ల ట్యాంకర్ లారీని ఇన్నోవా కారు వెనక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులోని ఇద్దరు ఘటనాస్థలంలోనే చనిపోయారు. మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సూర్యాపేట జిల్లాలో వరుస రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సరిగ్గా రెండు రోజుల క్రితమే.. ఆటోను ఓవర్ టేక్ చేయబోయిన ఆర్టీసీ బస్సు కారును ఢీకొట్టడంతో ఒకే కుటు-ంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటన సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం బీబీగూడెం వద్ద చోటు-చేసుకున్నది. దంపతులు, ఎనిమిదేండ్ల కుమార్తె ఘటనా స్థలంలోనే మృతి చెందగా.. తీవ్ర గాయాల పాలైన మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది.

# కొత్త మద్యం పాలసీపై వాడీవేడీ చర్చ

### బెల్టు తీయాలన్న వేముల ప్రశాంత్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి 25 :** కొత్త మద్యం పాలసీ, బెల్టు షాపుల నిర్వహణపై అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మధ్య వాగ్వాదం చోటు-చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ రేట్లు అడ్డగోలుగా పెంచుతోందని, కొత్త మద్యం పాలసీని వెంటనే విత్ డ్రా చేసుకోవాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం.. కొత్త బ్రాండ్లు.. కొత్త బీర్లు, కొత్త బార్లు, కొత్త పబ్‌లు ఇదేనా ప్రభుత్వ పాలసీ అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపులు తీసేయాలని డిమాండ్ చేశారు. ఆదాయ మార్గాన్ని పెంచేందుకు బెల్టు షాపులను పెంచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనికి శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలోనే అడ్డగోలుగా.. ఇష్టానుసారంగా మద్యం అమ్మకాలు జరిపారని ఫైర్ అయ్యారు. ఆఖరికి రేషన్షాపుల్లో కూడా లిక్కర్ సేల్స్‌కు పర్మిషన్ ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందన్నారు. బెల్టుషాపులపై వారు తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు- ఉందని సె-టైర్ వేశారు. బెల్టు షాపులు తామే తెచ్చామని ప్రశాంత్ రెడ్డి ఒప్పుకోవడం సంతోషకరం. బెల్టు షాపులు మేం పెంచలేదు. అలాంటివి మేం ఎంకరేజ్ చెయ్యబోం. ప్రభుత్వంలో లీకేజెస్ ఉండొద్దు అనే ఆదాయం పెంచుతామన్నం. బీఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా ఇష్టారాజ్యాంగ చౌక షాపుల్లో మద్యం అమ్మకాలు జరిగాయి. ఎ-క్సై-÷-సజ్ శాఖలో లీకేజెస్ లేకుండా సర్కార్ చేపడుతుంది. అడ్మినిస్ట్రేషన్ లో రీఫామ్ తెస్తాం. దీని వల్ల రెవెన్యూ పెంచుకుంటాం' అని శ్రీధర్ బాబు తెలిపారు.

# బట్టలు విప్పుడు.. కత్తులు దూసుడు

### అసెంబ్లీ సమావేశాలపై మల్లారెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్, మార్చి 25: మాజీ మంత్రి మల్లారెడ్డి ఎప్పుడు ఉన్నది ఉన్నట్టు మాట్లాడటం ఆయన నైజాం. ఆయన పలు విచిత్రంగా స్టేజీలమీద, విలేకరుల సమావేశాల్లో పలు కామెంట్లు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలమీద మంగళవారం కామెంట్ చేశారు. అప్పటి అసెంబ్లీ సమావేశాలు.. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల మధ్య వ్యత్యాసాలను చెప్పుకొచ్చారు. గతంలో అసెంబ్లీని ప్రజలు ఆసక్తిగా చూసేవారని అన్నారు. ఇప్పుడు మాత్రం బట్టలు విప్పుడు, కత్తులు దూసుడే అన్నట్లుగా సమావేశాల్లో కనిపిస్తోందంటూ కామెంట్స్ చేశారు. అంతే కాకుండా అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, వివేక్ మధ్య జరిగిన సంభాషణ కూడా ఆసక్తికరంగా మారింది. పార్లమెంట్‌లో ఆనాడు మాజీ ప్రధాని వాజుపేయి లాంటి వారు మాట్లాడుతుంటే దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూసేవారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకులు సభలో మాట్లాడుతుంటే ప్రజలు టీవీలకు అత్తుకుని పోయేవారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అసెంబ్లీలో కేసీఆర్ ఏం మాట్లాడతారని ఆసక్తి ఉండేదని చెప్పుకొచ్చారు. కానీ.. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో మాత్రం బట్టలు విప్పుడు, కత్తులు దూసుడే కనిపిస్తోందంటూ మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ కామెంట్స్ సంచలనంగా మారాయి. ఇక.. అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. మంగళవారం అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేక్ ఒకరికొకరు ఎదురుపడ్డారు. 'వివేక్‌ను.. నమస్తే మంత్రి గారు' అంటూ మల్లారెడ్డి పలకరించారు. ఇందుకు థాంక్స్ మల్లన్న అని పలకరించారు వివేక్ వెంకటస్వామి. రాష్ట్రంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్యామిలీ, వివేక్ వెంకటస్వామి ఫ్యామిలీదే హవా నడుస్తోందంటూ మల్లారెడ్డి కామెంట్స్ చేయగా.. బీఆర్ఎస్ హయంలో కేసీఆర్, మల్లారెడ్డిదే హవా నడిచిందని వివేక్ సమాధానం ఇచ్చారు. దీంతో వీరిద్దరి పలుకరింపులు ఆసక్తిగా మారాయి.

# పంజాబ్ కింగ్స్.. ఉత్కంఠ విజయం

## శ్రేయాస్ త్రుటిలో సెంచరీ మిస్.. పోరాడి ఓడిన గుజరాత్





అహ్మదాబాద్: ఉత్కంఠ విజయంతో పంజాబ్ కింగ్స్ ఐపీఎల్‌లో శుభారంభం చేసింది. శ్రేయాస్ అయ్యర్ (42 బంతుల్లో 5 ఫోర్లు, 9 సిక్స్‌లతో 97 నాటౌట్) బ్యాట్‌తో చెలరేగితే.. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన పేసర్ విజయ్‌కుమార్ వైశాక్ (3-0-28-0) వ్యూహాత్మకంగా ప్రత్యర్థి జోరును అడ్డుకొన్నాడు. దీంతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 11 పరుగుల తేడాతో గుజరాత్ టైటాన్స్‌పై ఉత్కంఠ విజయాన్ని నమోదు చేసింది. తొలుత పంజాబ్ 20 ఓవర్లలో 243/5 స్కోరు చేసింది. ప్రియాన్ష్ ఆర్య (23 బంతుల్లో 47), శశాంక్ సింగ్ (16 బంతుల్లో 44 నాటౌట్) రాణించారు. సాయి కిశోర్ 3 వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో గుజరాత్ ఓవర్లన్నీ ఆడి 232/5 స్కోరు మాత్రమే చేసింది. సాయి సుదర్శన్ (74), బట్లర్ (54), షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ (46) పోరాటాలు వృథా అయ్యాయి. అర్ష్‌దీప్ రెండు వికెట్లు పడగొట్టాడు. శ్రేయాస్ అయ్యర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**ఆఖర్లో.. అలా..:**

ఛేదనలో గుజరాత్ ఓపెనర్లు సాయి సుదర్శన్, కెప్టెన్ గిల్ తొలి వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యంతో అదిరే ఆరంభాన్నిచ్చారు. అయితే, ధాటిగా ఆడుతున్న గిల్‌ను మ్యాక్సీ క్యాచవుట్ చేయడంతో.. ఆరు ఓవర్లకు గుజరాత్ 61/1తో నిలిచింది. అనంతరం బట్లర్‌తో కలసి సుదర్శన్ స్కోరు బోర్డును నడిపించాడు. ఈ క్రమంలో 10వ ఓవర్‌లో సుదర్శన్ అర్ధ శతకం పూర్తి చేసుకోగా.. గుజరాత్ స్కోరు సెంచరీ దాటింది. క్రీజులో కుదురుకొన్న బట్లర్ మ్యాక్సీ బౌలింగ్‌లో రెండు సిక్స్‌లతో గేర్ మార్చాడు. అయితే, సుదర్శన్‌ను అర్ష్‌దీప్ అవుట్ చేయడంతో.. రెండో వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అనంతరం క్రీజులోకి వచ్చిన రూథర్‌ఫోర్డ్ కూడా ధాటిగా ఆడడంతో టైటాన్స్ గెలుపు ఖాయమనిపించింది. కానీ, 15 ఓవర్‌లో వైశాక్ బౌలింగ్‌కు రావడం మ్యాచ్ గతిని మార్చింది. బ్యాటర్‌కు అందకుండా వ్యూహాత్మకంగా బంతులేసిన వైశాక్.. పరుగుల జోరుకు కళ్లెం వేశాడు. జెన్సన్ కూడా అతడినే అనుసరించడంతో క్రమంగా సాధించాల్సిన రన్‌రేట్ పెరిగింది. విజయానికి 18 బంతుల్లో 57 పరుగులు కావల్సి ఉండగా.. జెన్సన్ బౌలింగ్‌లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొన్న బట్లర్ బౌల్డ్ అయ్యాడు. ఆఖరి ఓవర్‌లో గుజరాత్ గెలుపునకు 27 పరుగులు కావాల్సిన దశలో.. తెవాటియా (6), రూథర్‌ఫోర్డ్‌ను అవుట్ చేసిన అర్ష్‌దీప్ పంజాబ్‌ను గెలిపించాడు.

**బాదుడే.. బాదుడు:**

సూపర్ ఫామ్‌లో ఉన్న కెప్టెన్ శ్రేయాస్ సెంచరీ పూర్తి చేసుకోలేకపోయినా.. కీలక భాగస్వామ్యాలతో జట్టుకు భారీ స్కోరును అందించాడు. ప్రియాన్ష్ ఆర్యతో కలసి రెండో వికెట్‌కు 51 పరుగులు జోడించిన అయ్యర్.. స్టొయినిస్ (20)తో కలసి ఐదో వికెట్‌కు 57 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఇక, డెత్ ఓవర్లలో శశాంక్‌తో కలసి ఆరో వికెట్‌కు అజేయంగా 28 బంతుల్లో 81 పరుగులు జోడించడంతో పంజాబ్ అలవోకగా 240 మార్క్ దాటింది. అరంగేట్రం ఓపెనర్ ఆర్య పవర్ హిట్టింగ్‌తో పంజాబ్ స్కోరు బోర్డు రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (5) స్వల్ప స్కోరుకే అవుటైనా.. అయ్యర్‌తో కలసి ప్రియాన్ష్ జట్టును ఆదుకొనే ప్రయత్నం చేశాడు. ఐదో ఓవర్‌లో అర్షద్ బౌలింగ్‌లో ఆర్య 4,4,6,4తో మొత్తం 21 పరుగులు పిండుకోవడంతో.. పవర్‌ప్లేను పంజాబ్ 73/1తో ముగించింది. అయితే, మధ్య ఓవర్లలో స్పిన్నర్లు రషీద్, సాయి కిశోర్ కట్టుదిట్టంగా బంతులేస్తూ పంజాబ్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. డేంజర్‌సగా ఆడుతున్న ఆర్యను రషీద్ క్యాచవుట్ చేయగా.. 11వ ఓవర్‌లో అజ్మతుల్లా ఒమర్జాయ్ (16), మ్యాక్స్‌వెల్ (0)ను వరుస బంతుల్లో కిశోర్ అవుట్ చేయడంతో పంజాబ్ 105/4తో నిలిచింది. రన్‌రేట్ తగ్గుతున్న క్రమంలో 13వ ఓవర్‌లో కిశోర్ బౌలింగ్‌లో అయ్యర్ రెండు సిక్స్‌లు, ఫోర్‌తో ఒక్కసారిగా గేర్ మార్చాడు. ఆ తర్వాతి ఓవర్‌లో రషీద్ బౌలింగ్‌లో రెండు వరుస సిక్స్‌లతో శ్రేయాస్ ఫిఫ్టీ పూర్తి చేసుకొన్నాడు. ఆల్‌రౌండర్ స్టొయినిస్‌ను కూడా కిశోర్ వెనక్కిపంపాడు. కానీ, డెత్ ఓవర్లలో అయ్యర్, శశాంక్ గుజరాత్ బౌలర్లను ఊచకోత కోశారు. ప్రసిద్ధ్ కృష్ణ వేసిన 17వ ఓవర్‌లో శ్రేయాస్ మూడు సిక్స్‌లు, ఫోర్‌తో 24 పరుగులు రాబట్టాడు. అనంతరం 6,4,6తో జోరు చూపిన శశాంక్.. ఆఖరి ఓవర్‌లో మరో ఐదు బౌండ్రీలతో శివాలెత్తాడు. దీంతో శ్రేయాసకు శతకం పూర్తి చేసుకొనే చాన్స్ దక్కలేదు.

**స్కోరుబోర్డు**

పంజాబ్: ప్రియాన్ష్ (సి) సాయి సుదర్శన్ (బి) రషీద్ 47, ప్రభ్‌సిమ్రన్ (సి) అర్షద్ (బి) రబాడ 5, శ్రేయాస్ అయ్యర్ (నాటౌట్) 97, అజ్మతుల్లా (సి) అర్షద్ (బి) సాయి కిషోర్ 16, మ్యాక్స్‌వెల్ (ఎల్బీ) సాయి కిషోర్ 0, స్టొయినిస్ (సి) అర్షద్ (బి) సాయి కిషోర్ 20, శశాంక్ సింగ్ (నాటౌట్) 44, ఎక్స్‌ట్రాలు: 14బీ మొత్తం: 20 ఓవర్లలో 243/5బీ వికెట్ల పతనం: 1-28, 2-79, 3-105, 4-105, 5-162బీ బౌలింగ్: సిరాజ్ 4-0-54-0, రబాడ 4-0-41-1, అర్షద్ ఖాన్ 1-0-21-0, రషీద్ ఖాన్ 4-0-48-1, ప్రసిద్ధ్ కృష్ణ 3-0-41-0, సాయి కిషోర్ 4-0-30-3.

గుజరాత్: సాయి సుదర్శన్ (సి) శశాంక్ (బి) అర్ష్‌దీప్ 74, గిల్ (సి) ఆర్య (బి) మ్యాక్స్‌వెల్ 33, బట్లర్ (బి) జాన్సెన్ 54, రూథర్‌ఫర్డ్ (బి) అర్ష్‌దీప్ 46, తెవాటియా (రనౌట్) 6, షారుక్ ఖాన్ (నాటౌట్) 6, అర్షద్ ఖాన్ (నాటౌట్) 1, ఎక్స్‌ట్రాలు: 12బీ మొత్తం: 20 ఓవర్లలో 232/5బీ వికెట్ల పతనం: 1-61, 2-145, 3-199, 4-217, 5-225బీ బౌలింగ్: అర్ష్‌దీప్ 4-0-36-2, అజ్మతుల్లా 2-0-29-0, జాన్సెన్ 4-0-44-1, మ్యాక్స్‌వెల్ 2-0-26-1, స్టొయినిస్ 2-0-31-0, చాహల్ 3-0-34-0, విజయ్‌కుమార్ వైశాక్ 3-0-28-0.



## సెంట్రల్ కాంట్రాక్ట్‌లో రోహిత్, విరాట్‌కు డిమోషన్

### త్వరలో బీసీసీఐ వార్షిక సెంట్రల్ కాంట్రాక్ట్‌లు

దేశవాళీ క్రికెట్ ఆడనందున టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్?ను బీసీసీఐ గతేడాది సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించింది. అయితే ఇటీవల కాలంలో శ్రేయస్ దేశీయ టోర్నీలు, అంతర్జాతీయ క్రికెట్‌లో అదరగొడుతున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో 243 రన్స్ బాది భారత్ తరఫున ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో శ్రేయస్ సెంట్రల్ కాంట్రాక్ట్?ను బీసీసీఐ మళ్లీ పునరుద్ధరించనున్నట్లు తెలుస్తోంది. ఏ ఆటగాడు అయినా సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలోకి రావాలంటే ఒక నిర్దిష్ట క్యాలెండర్ ఇయర్?లో మూడు టెస్టులు లేదా 8 వన్డేలు లేదా 10 టీ20లు ఆడాలి. శ్రేయస్ అయ్యర్ ఈ సీజన్ లో 11 మ్యాచ్‌లు ఆడాడు. కాబట్టి సెంట్రల్ కాంట్రాక్ట్‌లో అతడ్ని తీసుకోవచ్చని తెలుస్తోంది. అయితే టీమ్?ఇండియా హెడ్ కోచ్ గంభీర్, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వంటివారు అంగీకారం తెలిపితేనే శ్రేయస్‌కు బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కే అవకాశం ఉంది.భారత మహిళల జట్టు సెంట్రల్ కాంట్రాక్ట్‌లను బీసీసీఐ సోమవారం ప్రకటించింది. మరికొద్ది రోజుల్లో టీమ్ ఇండియా పురుషుల జట్టు కేంద్ర కాంట్రాక్ట్‌ను ప్రకటించే అవకాశం ఉంది. ఏం కేటగిరీలో ఉన్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, జడేజా అంతర్జాతీయ టీ20లకు గుడ్ బై చెప్పేశారు. దీంతో వారి సెంట్రల్ కాంటాక్ట్ కేటగిరీ కేటాయింపులపై బీసీసీఐ సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. బుమ్రాను కేటగిరీలో కొనసాగించే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఏ కేటగిరీలో ఉన్న అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్?కు గుడ్ బై చెప్పేశాడు. దీంతో అతడిని సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించే అవకాశం ఉంది. అలాగే టీమ్?ఇండియా ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ వన్డే, టీ20ల్లో రెగ్యులర్ ప్లేయర్‌గా ఉన్నాడు. ఇప్పటివరకు 14 టెస్టులు కూడా ఆడాడు. అన్ని ఫార్మాట్లలోనూ బ్యాట్, బాల్?తో ఫర్వాలేదనిపిస్తున్నాడు. ఈ క్రమంలో అక్షర్ పటేల్?ను బీ కేటగిరీ నుంచి ఏకి ప్రమోట్ చేసే అవకాశం ఉంది. యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ తన గ్రేడ్ బీ కాంట్రాక్ట్ నుంచి పదోన్నతి పొందుతాడా లేదా చూడాలి. ఈ క్యాలెండర్ ఇయర్‌లో 7 టెస్టులు ఆడిన పేసర్ ఆకాశ్ దీప్, 3 మ్యాచ్‌లు ఆడిన సర్ఫరాజ్ ఖాన్‌ను గ్రూప్ సీలో చేర్చే అవకాశం ఉంది. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో రాణించిన నితీశ్ కుమార్ రెడ్డి కూడా ఈ సారి సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కించుకునేందుకు అవకాశం ఉంది. శార్దుల్ ఠాకూర్, రుతురాజ్ గైక్వాడ్ గతేడాది సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కించుకున్నారు. కానీ ఈ ఏడాది వారు సెంట్రల్ కాంట్రాక్ట్ పొందేందుకు కనీస మ్యాచ్?లను ఆడలేదు. దీంతో వారికి ఈ ఏడాది సెంట్రల్ కాంట్రాక్ట్‌లు దక్కుతాయా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

## ఇంపాక్ట్ ప్లేయర్ తో స్కోరుపై ప్రభావం లేదు

**ఇంపాక్ట్ ప్లేయర్ నియమంపై ఎంఎస్ ధోని**



ఐపీఎల్‌లో 5 సార్లు చెన్నై సూపర్ కింగ్స్‌ను ఛాంపియన్‌గా నిలిపిన ఎంఎస్ ధోని ఇంపాక్ట్ ప్లేయర్ నియమావళిపై ఆసక్తికరమైన కామెంట్స్ చేశాడు. ఈ రూల్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి వివాదాస్పదంగా మారుతోంది. ఇది మ్యాచ్‌లో మజాను తీసుకొస్తుందని కొందరు అభిప్రాయపడుతుంటే... ఇది ఆల్‌రౌండర్లకు నష్టం కలిగిస్తుందని మరికొందరు విమర్శిస్తున్నారు. ధోనీ అభిప్రాయం ప్రకారం, ఐపీఎల్‌లో భారీ స్కోర్లకు ఇంపాక్ట్ ప్లేయర్ కారణంగా కాదు, ఇదంతా ఆటగాళ్ల మానసిక మార్పే కారణమని అని ధోనీ అన్నాడు. ఈ ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ తమకు ఎలాంటి ప్రయోజనం కలిగించలేదని తేల్చి చెప్పాడు. తాను ఇంపాక్ట్ ప్లేయర్ అనే భావన కూడా లేదని వివరించారు. జియో-హాట్‌స్టార్‌లో 'ది ఎంఎస్డీ ఎక్స్‌పీరియన్స్'లో మాట్లాడిన ఎంఎస్ ధోని, "ఇంపాక్ట్ ప్లేయర్ నియమం అమలులోకి వచ్చినప్పుడు, ఆ సమయంలో దాని అవసరం లేదని నేను భావించాను. ఈ నియమం కొన్నిసార్లు మాత్రమే హెల్ప్ అవుతుంది. కానీ ఎక్కువగా అలా జరగదు. నేను ఇప్పటికీ వికెట్ కీపింగ్ చేస్తున్నాను కాబట్టి, నేను ఇంపాక్ట్ ప్లేయర్ కాదు. నేను ఫీల్డింగ్‌లో కూడా ఉండాలి" అని అన్నారు. ఐపీఎల్‌లో ఇప్పుడు పెద్ద స్కోర్లు రావడానికి ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ మాత్రమే కారణం దాని ఎంఎస్ ధోని అభిప్రాయపడ్డాడు. ఆయన ఏమన్నారంటే... 'చాలామంది ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ వల్ల ఐపీఎల్‌లో పెద్ద స్కోర్లు వస్తున్నాయని భావిస్తున్నారు. కానీ నా అభిప్రాయం ప్రకారం, ఆటగాళ్ల మానసిక స్థితి, పరిస్థితుల కారణంగా ఇలా జరుగుతోంది. ఒక అదనపు బ్యాట్స్‌మన్ అంత రన్స్ చేయడు, అదనపు బ్యాట్స్‌మన్ ఉన్నందున జట్లకు కాస్త వెసులుబాటు ఉంటుంది. బ్యాట్స్‌మన్లు ఎక్కువగా ఆడుతున్నారు. వారి ఉండటం వల్ల జట్టు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ' అని అన్నారు.ముంబై ఇండియన్స్‌తో ఉన్న పోటీ గురించి అడిగిన ప్రశ్నకు ఆయన, 'బ్యాట్స్‌మన్‌గా నేను అన్ని జట్లపై రన్స్ చేయాలనుకుంటున్నాను. జట్టుకు నా అవసరం ఎలా ఉందో దాని ప్రకారం నేను బ్యాటింగ్ చేయడానికి ప్రయత్నిస్తాను'అని అన్నారు. ఇంపాక్ట్ ప్లేయర్ నియమం ప్రకారం, కెప్టెన్ ప్లేయింగ్ 11తో పాటు 5 సబ్‌స్టిట్యూట్ ప్లేయర్లను ఎంచుకుంటాడు. మ్యాచ్ సమయంలో, కెప్టెన్ ప్లేయింగ్ 11 నుంచి ఒక ఆటగాడిని మార్చడానికి సబ్‌స్టిట్యూట్ ప్లేయర్లలో ఒకరిని ప్లేయింగ్ 11లో చేర్చవచ్చు. కెప్టెన్ బౌలర్‌ను తీసి బ్యాట్స్‌మన్‌ను, బ్యాట్స్‌మన్‌ను తీసి బౌలర్‌ను కూడా తీసుకురావచ్చు.

## విప్రజ్ నిగమ్ వల్లే గెలిచే మ్యాచ్‌లో ఓడాం

**లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్**



యువ ప్లేయర్ విప్రజ్ నిగమ్ అసాధారణ బ్యాటింగ్‌తోనే గెలవాల్సిన మ్యాచ్‌లో ఓటమిపాలయ్యామని లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో వైజాగ్ వేదికగా ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఒక్క వికెట్ తేడాతో ఓటమిపాలైంది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో అనవసర తప్పిదాలతో లక్నో మూల్యం చెల్లించుకుంది. ఢిల్లీ లోయార్డర్ సంచలన బ్యాటింగ్‌తో తీవ్ర ఒత్తిడికి గురైంది.ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన రిషభ్ పంత్.. ఈ ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకుంటామని చెప్పాడు. 'మా టాపార్డర్ బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. ఈ వికెట్‌పై ఇది మంచి స్కోర్. జట్టుగా మేం ప్రతీ మ్యాచ్‌లో సానుకూల అంశాలను తీసుకుంటాం. ప్రతీ మ్యాచ్‌లో తప్పిదాల నుంచి గుణపాఠం నేర్చుకుంటాం. బేసిక్స్ తగ్గట్లు సరిగ్గా ఆడితేనే టీమ్ భవిష్యత్తు కూడా బాగుంటుంది.ఆరంభంలోనే మేం వికెట్లు తీసాం. కానీ ఈ వికెట్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉందని మాకు తెలుసు. ఢిల్లీకి రెండు కీలకమైన భాగస్వామ్యాలు దక్కాయి. స్టబ్స్, అషుతోష్‌తో పాటు మరో కుర్రాడు(విప్రజ్ నిగమ్) అద్భుతంగా ఆడాడు. అతనే అసాధారణ బ్యాటింగ్‌తో మా విజయవకాశాలను దెబ్బతీసాడు. మేం ఇంకాస్త మెరుగ్గా మా ప్రణాళికలను అమలు చేయాల్సింది.మేం ఒత్తిడికి లోనయ్యాం. ఇప్పుడిప్పుడే సెట్ అవుతున్నాం. ఈ మ్యాచ్‌లో మాకు చాలా సానుకూల అంశాలు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో లక్ కూడా కీలక పాత్ర పోషించింది. మోహిత్ శర్మను స్టంపౌట్ చేసే అవకాశం చేజారింది. అయితే క్రికెట్‌లో ఇవన్నీ సహజమే. ఇలాంటి వాటిపై ఫోకస్ పెట్టకుండా మెరుగ్గై క్రికెట్ ఆడాలి.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు. ఆఖరి ఓవర్‌లో మోహిత్ శర్మను స్టంపౌట్ చేసే అవకాశాన్ని రిషభ్ పంత్ చేజార్చాడు. ఈ స్టంపౌట్ చేసి ఉంటే ఢిల్లీ ఆలౌటై.. లక్నో గెలిచేది. ఈ మ్యాచ్ ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవరల్లో 8 వికెట్లకు 209 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 19.3 ఓవర్లలో 9 వికెట్లకు 211 పరుగులు చేసింది. అషుతోష్ శర్మ (31 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 66 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. విప్రజ్ నిగమ్(15 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 39), ట్రిస్టన్ స్టబ్స్(22 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 34) కీలక ఇన్నింగ్స్ ఆడారు.



## అందాల ఏంజిల్ శ్రీలీల

కన్నడ సినిమాలతో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన శ్రీలీల టాలీవుడ్‌లో రాఘవేంద్ర రావు కొత్త సినిమా 'పెళ్లిసందడి'తో అడుగు పెట్టింది. టాలీవుడ్‌లో మొదటి సినిమా నిరాశ పరిచింది. అయినా కూడా తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. రాఘవేంద్ర రావు సినిమా హీరోయిన్ అంటే మినిమం ఉంటుంది. శ్రీలీల మొదటి సినిమా ఫలితంతో పట్టింపు లేకుండా వరుస ఆఫర్లు దక్కించుకుంది. లక్కీగా రవితేజతో నటించిన ధమాకా సినిమాతో సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. ఆ సినిమా తర్వాత ఒక్కసారిగా ఆరు ఏడు సినిమాల్లో నటించే అవకాశాన్ని దక్కించుకుంది. ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటించిన గుంటూరు కారం సినిమాలోనూ శ్రీలీల నటించింది.


మహేష్ బాబుతో గుంటూరు కారం సినిమాలో చేసిన కుర్చీ మడత పెట్టి డాన్స్‌కి అంతా ఫిదా అయ్యారు. అంతే కాకుండా శ్రీలీల ప్రతి సినిమాలోనూ ఏదో ఒకటి లేదా అంతకు మించిన పాటలతో ఆకట్టుకుంటూ వచ్చింది. సోషల్ మీడియాలో శ్రీలీలకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పుష్ప 2 సినిమాలో కిస్సిక్ అంటూ చేసిన ఐటెం సాంగ్‌తో పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు సొంతం చేసుకుంది. ప్రస్తుతం పాన్ ఇండియా హీరోయిన్‌గా వరుస సినిమాలు చేస్తుంది. డాన్స్‌తో పాటు నటనతోనూ ఆకట్టుకుంటున్న శ్రీలీల సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా వైరల్ అవుతోంది. మరోసారి శ్రీలీల తన అందమైన ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేయడం ద్వారా వైరల్ అవుతోంది.

సన్నగా నాజూకుగా ఉండే శ్రీలీల ఈసారి ఏంజిల్ లుక్‌లో చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఆకట్టుకునే అందంతో పాటు ఫోటో జెనిక్ ఫేస్ అనిపించేంత అందంగా కనిపించే శ్రీలీల ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. దేవ కన్య మాదిరిగా లైట్ బ్లూ కలర్‌లో మెరిసి పోతుంది. ఆకాశం నుంచి దిగి వచ్చిన ఏంజిల్ ఈమె అంటూ పలువురు కామెంట్ చేస్తున్నారు. ఇంత అందంగా ఉండటంతో పాటు డాన్స్‌తో మతి పోగొడుతుంది కనుకే శ్రీలీలకు టాలీవుడ్‌లో వరుసగా ఆఫర్లు వస్తున్నాయి. శ్రీలీల షేర్ చేసిన ఈ ఫోటోలకు మంచి స్పందన దక్కింది. నిమిషాల వ్యవధిలోనే లక్షకు పైగా లైక్స్ వచ్చాయి. దాదాపుగా 12 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న శ్రీలీల ఇలాంటి ఫోటోలను మరిన్ని షేర్ చేయాలని అభిమానులు కోరుతున్నారు.



## క్రేజీ ఫొటోలను షేర్ చేసిన షాలిని

షాలిని పాండే తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ బ్యూటీ 1993 సెప్టెంబర్ 23న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించింది. జబల్‌పూర్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసిన షాలిని, చిన్నప్పటి నుంచి నటనపై ఆసక్తితో సినిమాల్లోకి వచ్చింది. ఇంజనీరింగ్ చదువుతున్న రెండవ సంవత్సరం నుంచే ఆమె నాటకాల్లో నటించడం ప్రారంభించింది. షాలిని పాండే 2017లో విజయ్ దేవరకొండ నటించిన తెలుగు చిత్రం అర్జున్ రెడ్డి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో ఆమె ప్రీతి అనే పాత్రలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా భారీ విజయం సాధించడంతో షాలినికి విశేష గుర్తింపు లభించింది. తెలుగు మాట్లాడడం రానప్పటికీ, ఈ చిత్రంలో తన పాత్రకు ఆమె స్వయంగా డబ్బింగ్ చెప్పుకుంది. అర్జున్ రెడ్డి తర్వాత షాలిని తెలుగులో మహానటి, 118, ఇద్దరి లోకం ఒకటే, నిశ్శబ్దం వంటి చిత్రాల్లో నటించింది. ఆమె తమిళ సినిమా 100% కాదల్ లో కూడా కనిపించింది. హిందీలో జయేష్‌భాయ్ జోర్దార్, మహారాజ్ చిత్రాలతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. మహారాజ్ చిత్రంలో ఆమె నటన, ముఖ్యంగా రొమాంటిక్ సన్నివేశాల్లో ఆమె నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే షాలిని. రెగ్యులర్ గా తన గ్లామరస్ ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.



## ఆ హీరోతో నటించడం ఎంతో అదృష్టం : మాళవిక

తమిళంలో అగ్ర హీరోల సరసన నటించి ప్రతిభావంతురాలైన నటిగా పేరు తెచ్చుకుంది మాళవిక మోహనన్. ఈ భామ తెలుగులో ప్రభాస్ సరసన 'రాజాసాబ్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటిం గ్ సందర్భంగా ప్రభాస్ మంచితనం, సహృదయతకు తాను ఫిదా అయిపోయానని, ముఖ్యంగా ఆయన ఇంటి నుంచి తీసుకొచ్చే ఫుడ్ అద్భుతమని గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్‌ను పొగడ్తల్లో ముంచెత్తిందీ భామ. తాజాగా మరోసారి ప్రభాస్ గురించి మాట్లాడింది. ప్రభాస్ వంటి గ్రేట్ పర్సన్‌తో నటించడం తన అదృష్టమని, తన కెరీర్‌లోనే మైలురాయిలా నిలిచే చిత్రమవుతుందని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. 'నిజంగా ఈ సినిమా ఛాన్స్ రావడం లక్కీగా ఫీలవుతున్నా. షూటింగ్ అంతా సరదాగా సాగిపోతున్నది. ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి మించిన ఆనందం ఏముంటుంది? ఈ సినిమాను జీవితాంతం గుర్తుంచుకుంటా' అని ఆనందం వ్యక్తం చేసింది మాళవిక మోహనన్. హారర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిన 'రాజా సాబ్' ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463